RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 316, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 19 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

# ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలి

- ★ నివసిస్తున్న చోటే ఇళ్లు
- ★ నిరుపేదల కోసం ఇందిరమ్మ పథకం కింద భారీ భవన సముదాయాలు
- ★ బస్తీ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లక పోవడమే కారణం
- ★ 'క్యూర్'ప్రాంతంపై మంత్రుల సమీక్ష



హైదరాబాద్: బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అదే ప్రాంతంలో భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కిందనే ఆ ఇళ్లను నిర్మిస్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు నిర్మించింది. ఇందులో కొన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం అవుతుండగా, కొన్ని దూరంగా ఉన్నాయన్న మిగతా.. 2లో

## సీఎం కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



- ★ గ్రామీణ క్రీడలను బలోపేతం చేయమే
- ★ గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎంకప్
- ★ దాదాపు 4.6 లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, వారిలో 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం

హైదరాబాద్: సీఎం కప్2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావలసిందిగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. మిగతా.. 2లో

## మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలన్న బొత్స సత్యనారాయణ



ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్

వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య మిగతా.. 2లో

## బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు



- ● కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందన్న హరీశ్

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత



- ● రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత

## ఆదాయం పెంపునకు చర్యలు తీసుకోవాలి

- ★ చెత్త కనిపిస్తే సహించేది లేదు
- ★ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష



హైదరాబాద్: రాజధాని పరిధిలోకి వచ్చే మూడు నగరపాలక సంస్థల పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. త్వరలోనే తాను పరిశీలనకు వస్తానని, అపరిశుభ్రంగా కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మూడు కార్పొరేషన్ల కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మిగతా.. 2లో

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్



- ● మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ● క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ
- ● అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ
- ● సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్


## రఫెల్ ఫైటర్ జెట్ ఒప్పందం...

### దేశీయ పరికరాలపై రాజ్‌నాథ్ సింగ్ కీలక సూచన

ఫ్రాన్స్‌తో రఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం కుదుర్చుకోనున్న భారత్

రఫెల్ ఫైటర్ విమానాలలో భారత తయారీ పరికరాలు ఉండాలన్న రాజ్ నాథ్

ఒప్పందంలో కో-డిజైన్, కో-డెవలప్‌మెంట్, కో-ప్రొడక్షన్ చేరిక



ఢిల్లీ: రఫెల్ ఫైటర్ జెట్‌లలో 50 శాతం దేశీయ తయారీ పరికరాలు ఉండేలా చూసుకోవాలని ఫ్రాన్స్‌ను కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. ఫ్రాన్స్‌తో రఫెల్ యుద్ధ విమానాల ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకోనుంది. ఈ నేపథ్యంలో రఫెల్ ఫైటర్ విమానాలలో మిగతా.. 2లో

## చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు.. చైనా మీడియా ఎగతాళి చేస్తోంది

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గల్గోటియాస్ వర్సిటీ స్టాల్ ఏర్పాటు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి మిగతా.. 2లో



## విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు.. ఐఎన్ఎస్ సుమేధపై రాష్ట్రపతి, సీఎం ప్రయాణం

అమరావతి: విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా నౌకాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ఐఎన్ఎస్ సుమేధ యుద్ధ నౌకలో ప్రయాణించారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. సముద్ర అలలపై వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను వారు వీక్షించారు.

71 యుద్ధ నౌకల విన్యాసాలు.. ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నావికాదళ సత్తాతో పాటు ప్రపంచ దేశాల నౌకలు కూడా కదం తొక్కాయి. ఆరు వరుసల్లో మొత్తం 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. భారత నేవీకి చెందిన 45 నౌకలతో పాటు కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ మరియు పరిశోధన నౌకలు ఇందులో పాల్గొన్నాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖ సముద్ర తీరం యుద్ధ నౌకల గర్జనలు, నావికాదళ విన్యాసాలతో సందడిగా మారింది. దేశ రక్షణలో నౌకాదళం పోషిస్తున్న కీలక పాత్రను ఈ వేడుక ప్రతిబింబించింది

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల



### మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

అమరావతి: మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా.. 2లో

## నా డబ్బులతోనే మ్యాచ్ చూస్తిని.. నీవేమైనా ఇచ్చావా జగన్?

### బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు: నారా లోకేశ్

- ★ తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై మండలిలో చర్చకు పట్టుబట్టిన వైసీపీ
- ★ వైసీపీ తీర్మానాలను డిస్మిస్ చేసిన మోషేన్ రాజు
- ★ కొలంబోలో జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్ కు హాజరైన మంత్రి
- ★ ప్రభుత్వ సొమ్ముతో కొలంబో వెళ్లారన్న ప్రచారాన్ని ఖండించిన లోకేశ్



అమరావతి: కొలంబోలో భారత్ పాక్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ కు ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరైన విషయం తెలిసిందే. అయితే, ఈ పర్యటనకు మంత్రి లోకేశ్ ప్రభుత్వ నిధులు వాడారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలపై మంత్రి సెటైర్ వేశారు. పుష్ప సినిమా స్టైల్లో జవాబిచ్చారు. భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌కు తాను ప్రభుత్వ ఖర్చుతో వెళ్లలేదని, సొంత డబ్బులతోనే వెళ్లానని స్పష్టం చేస్తూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు మిగతా.. 2లో

# కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

తిరుపతి: తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

# బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కి పూర్తి మెజారిటీ వచ్చినా కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరును యావత్ తెలంగాణ అసహ్యించుకుంటోందని అన్నారు. అధికార బలం, ధన బలంతో చట్టాలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని విమర్శించారు. పోలీసులు కూడా అధికార పార్టీకి పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక చర్యలను అడ్డుకున్నందుకు దళిత నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. "జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్ కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదు" అని ఆయన మండిపడ్డారు. క్యాతనపల్లి, తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును కాంగ్రెస్ గౌరవించలేదని దుయ్యబట్టారు. చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని ఆరోపించారు. భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శించారు.

# టీ20 వరల్డ్ కప్: నమీబియాపై భారీ విజయం...

## సూపర్-8లోకి పాకిస్థాన్

ఢిల్లీం టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ సూపర్ 8 దశకు అర్హత సాధించింది. కొలంబో వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగుల భారీ తేడాతో పాక్ ఘన విజయం అందుకుంది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (100 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగడం ఈ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. 200 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 97 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో గ్రూప్-ఏలో టీమిండియా తర్వాత పాకిస్థాన్ 4 మ్యాచ్ ల్లో 3 విజయాలతో రెండో స్థానంలో నిలిచింది. ఒకవేళ నమీబియాపై పాకిస్థాన్ ఓడిపోయి ఉంటే అమెరికా జట్టుకు సూపర్-8 అవకాశం ఉండేది. అయితే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్ లో పాక్ సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఆరంభంలోనే ఓపెనర్ సయీమ్ అయూబ్ (14) వికెట్‌ను కోల్పోయినా, మరో ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ సల్మాన్ ఆఘా (38)తో కలిసి రెండో వికెట్‌కు 67 పరుగులు జోడించాడు. ఆద్యంతం దూకుడుగా ఆడిన ఫర్హాన్ కేవలం 58 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 100 పరుగులు సాధించాడు. చివర్లో షాదాబ్ ఖాన్ (22 బంతుల్లో 36 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. నమీబియా బౌలర్లలో జాక్ బ్రాసెల్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా ఏ దశలోనూ లక్ష్యం వైపు సాగలేదు. పాకిస్థాన్ బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులో లౌరెన్ స్టీన్‌క్యాంప్ (23), అలెగ్జాండర్ వోల్షెక్ (20) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో నమీబియా 17.3 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లలో ఉస్మాన్ తారిఖ్ కేవలం 16 పరుగులిచ్చి 4 వికెట్లతో సత్తా చాటగా, ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ 19 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ నవాజ్, సల్మాన్ మీర్జా చెరో వికెట్ తీశారు. ఈ భారీ విజయంతో పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పదిలం చేసుకుని సూపర్ 8 బెర్తును ఖాయం చేసుకుంది. గ్రూప్-ఏ నుంచి ఇప్పటికే టీమిండియా అర్హత సాధించగా, ఇప్పుడు పాకిస్థాన్ రెండో జట్టుగా ముందంజ వేసింది. మరోవైపు, టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓడిపోయిన నమీబియా ఇంటిముఖం పట్టింది.

# నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!:

## బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా

ఢిల్లీ: భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాను భారత్‌కు తిరిగి రాలేనని బాంబే హైకోర్టుకు తెలియజేశారు. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదని అన్నారు. తాను బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందుకే ఎప్పుడు తిరిగి వచ్చేది చెప్పలేనని తెలిపారు. ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని కోర్టుకు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖడ్‌లతో కూడిన ధర్మాసనం గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. అయితే మాల్యా భారత్‌కు రాకుండా ఈ పిటిషన్‌పై విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా, లేదా? అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. ఈ పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదంటూ అమిత్ దేశాయ్ కోర్టులో వాదనలు వినిపించారు.

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం: సుందర్ పిచాయ్

ఢిల్లీ: భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల

## మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

మొదటి పేజి తరువాయి

ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

# ఆదాయం పెంపునకు చర్యలు తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లలో తాను పర్యటిస్తానని, ఎక్కడైనా చెత్త కనిపిస్తే సహించేది లేదన్నారు. ఆదాయం పెంపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు నగరంలోని కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, వాటిపై సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ద్వారా ఆదాయం వచ్చే మార్గాన్ని పరిశీలించాలన్నారు. ముంబయి, అహ్మదాబాద్, బెంగళూరులలో ప్రకటనల ద్వారా వస్తున్న ఆదాయం.. ఇక్కడ వస్తున్నదాన్ని బేరీజు వేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తున్న ప్రకటనలదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకటనల్లో ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు పదిశాతం కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా పీపీపీ, ఇతర నమూనాల్లో ఆదాయం సమకూర్చుకునే అంశంపై అధికారులు ముఖ్యమంత్రికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీన్ని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. మల్టీలెవల్ పార్కింగ్‌పై అధ్యయనం చేయాలని, నెక్లెస్‌రోడ్డు పక్కన ఇలాంటి మల్టీలెవల్ పార్కింగ్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో వీధి దీపాల నిర్వహణకు ఏకరూప పద్ధతిని అనుసరించాలన్నారు. మూడు నగర పాలక సంస్థల పరిధిలోని పార్కుల వివరాలు సేకరించి వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లకు త్వరలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, తాను కూడా హాజరై వారితో మాట్లాడతానని సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్వీ కర్ణన్, సృజన, వినయ్‌కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డేటా సెంటర్లకు రాయితీలపై అధ్యయనం చేయాలి

వివిధ రాష్ట్రాలు డేటా సెంటర్లకు ఇస్తున్న రాయితీలపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు, వారికి అవసరమైన భూమి, ఇతర వసతులపై సీఎం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. "రైతులు సంతృప్తి చెందేలా భూ పరిహారం నిర్ణయించాలి. పరిశ్రమలకు సకాలంలో భూమి, ఇతర వసతులు అందుబాటులో ఉంచితే పనులు త్వరగా చేసుకుంటారు" అని సీఎం పేర్కొన్నారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సంజయ్‌కుమార్, నవీన్ మిత్తల్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక పాల్గొన్నారు.

# సీఎం కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమం ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాల అభివృద్ధి, మత్స్య, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి , క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డాక్టర్ సోనిబాలా దేవి కలిసి ముఖ్యమంత్రికి అధికారిక ఆహ్వానం అందజేశారు. సీఎం కప్ పేరుతో ఏజెంటిక్ ఏఐ కాల్ సెంటర్ కార్యక్రమం మరియు 'నిలమణి' అనే మొబైల్ యాప్‌ను సచివాలయంలో డిప్యూటీ ముఖ్యమంత్రి, మంత్రి వి. శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం మరియు గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎంకప్‌ను నిర్వహించడం తెలంగాణ క్రీడాశాఖ యొక్క ప్రశంసనీయమైన ప్రయత్నమని అన్నారు. యువత, విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 4.6 లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, వారిలో 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇక పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సమయానుకూల సమాచారం మరియు నవీకరణలు అందించేందుకు "సీఎం కప్ గేమ్స్"లో నిలమణి మొబైల్ యాప్‌ను ఏఐ ఆధారిత కాల్ సెంటర్‌తో అనుసంధానం చేసి 24/7 సమాచారం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 12 జిల్లాల్లో 44 క్రీడా విభాగాలను కలిగి ఉన్న ఈ పోటీలు ఘన విజయాన్ని సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఈ క్రీడలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ఇతర గౌరవ అతిథులు పాల్గొన్నారు.

# మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

మొదటి పేజి తరువాయి

అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు. "ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు. తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు.

# చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..

మొదటి పేజి తరువాయి

గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.

# దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి: కిరణ్ రిజిజు ఫైర్

## దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణ

## రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న నిషికాంత్ దూబే

## ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్

ఢిల్లీ: లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశీయంగా, విదేశీ పర్యటనల్లో రాహుల్ నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో సమావేశాలు జరుపుతున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్ సభలో మోషన్ ప్రవేశపెట్టారు. జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక శక్తుల సాయంతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని కోరారు.

# ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలి

మొదటి పేజి తరువాయి

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు నిర్మించింది. ఇందులో కొన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం అవుతుండగా, కొన్ని దూరంగా ఉన్నాయన్న ఉద్దేశంతో బస్తీ వాసులు వెళ్లేందుకు ఆసక్తి చూపక నిరుపయోగంగా ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని..లబ్ధిదారులు జీవనోపాధి పొందుతూ ఉంటున్న ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భారీ భవన సముదాయాలు నిర్మించి కేటాయించాలని సర్కారు నిర్ణయించింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీక్యూర్)పరిధిలోని మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేయటం, పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం రాత్రి సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్‌లతో కలిసి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని బస్తీల్లో జీవనం కొనసాగిస్తున్న పేదల కోసం గతంలో దూరంగా 42 వేల ఇళ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. చాలాచోట్ల లబ్దిదారుల ముసుగులో ఇతరులు చేరుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పేదలు జీవనోపాధి పొందుతున్న చోటనే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రులు నిర్ణయించారు. ఐదు అంతస్తుల నుంచి పది అంతస్తుల మేర భారీ భవన సముదాయాలు నిర్మించి వారికి కేటాయించాలని నిర్ణయించారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. క్యూర్ పరిధిలో ఇలాంటి లబ్ధిదారుల సంఖ్య, వారి ఆవాసానికి ఎన్ని భవనాలు నిర్మించాలి, అందుకు అవసరమయ్యే స్థలం తదితర వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని మంత్రులు ఆదేశించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 అంతస్తుల్లో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం పథకంలో నిర్మించిన ఇళ్లు కూలే స్థితికి చేరినందున, వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే అంశాన్ని పరిశీలించారు. 3 కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మార్చి చివరి నాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారే వాటిని పూర్తి చేసుకోవడానికి వీలుగా అంతకుముందు ఖర్చు చేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధులను మంజూరు చేయాలని నిర్ణయించారు. చాలాచోట్ల ఇళ్లు తీసుకుని అక్కడ నివాసం ఉండని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని ఆదేశించారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్న అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. డబుల్ బెడ్ రూం నివాస ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారు, గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన గృహలక్ష్మి పథకంలో ఇళ్లు పొందిన వారు, వాటిని ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసి ఉంటే వాటికి ఇప్పుడు ఇందిరమ్మ పథకం కింద పూర్తి చేసేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే 400 చ.అడుగులు600 చ.అడుగుల మధ్యలోనే వాటి విస్తీర్ణం ఉండాలనే నిబంధన విధించింది. విస్తీర్ణం తక్కువ ఉంటే నిబంధన మేరకు పెంచుకోవాలని, ఎక్కువ ఉంటే, తగ్గించుకోవాలని పేర్కొంటూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ ఇళ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఉంటే, మిగతా కిస్తీల మొత్తాన్ని విడుదల చేయనున్నట్టు పేర్కొంది. బేస్‌మెంట్ స్థాయిని మించి ఇల్లు నిర్మించి ఉంటే, దానికి బేస్‌మెంట్ కిస్తీ కాకుండా తదుపరి కిస్తీల మొత్తం విడుదల అవుతుందని తెలిపింది. గృహనిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

# రఫెల్ ఫైటర్ జెట్ ఒప్పందం... దేశీయ పరికరాలపై రాజ్‌నాథ్ సింగ్ కీలక సూచన

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో రఫెల్ ఫైటర్ విమానాలలో భారత తయారీ పరికరాలు ఉండాలని కోరారు. ఇందులో భాగంగా ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలో కో-డిజైన్, కో-డెవలప్‌మెంట్, కో-ప్రొడక్షన్ వంటి అంశాలు చేర్చినట్లు తెలుస్తోంది. రూ.3.25 లక్షల కోట్ల అంచనాతో 114 రఫెల్ యుద్ధ విమానాల సరఫరాకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రుల స్థాయి వార్షిక సమావేశం బెంగళూరులో జరిగింది. భారత్‌లో తయారీ గురించి రాజ్ నాథ్ సింగ్ చర్చించారు. అలాగే మేకిన్ ఇండియా పరికరాలు ఉండడం గురించి, భారతీయ కంపెనీలకు సాంకేతికత బదిలీ వంటి అంశాలపై మాట్లాడినట్లు తెలుస్తోంది.

# 200 కోట్ల మందికి వినోదం.. శ్రీలంక అధ్యక్షుడే అసలైన హీరో: పీసీబీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌ను పాకిస్థాన్ దాదాపు బహిష్కరించే దశ నుంచి, ఆ మ్యాచ్ సజావుగా జరిగేలా చూడటంలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకే కీలక పాత్ర పోషించారని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెల్లడించారు. దిస్సానాయకే "అసలైన హీరో" అని కొనియాడుతూ, ఆయన చొరవ వల్లే దాదాపు 200 కోట్ల మంది ఈ మ్యాచ్ చూసి ఆనందించారని అన్నారు. కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైన అనంతరం నఖ్వీ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌తో మ్యాచ్ ఆడాలా? వద్దా? అనే దానిపై మాకు కొన్ని సమస్యలు ఉన్నాయి. నిర్ణయం 50-50గా ఉంది. కానీ, మా ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు మీ ఫోన్ కాల్ రాగానే, ఆయన నన్ను పిలిచి, ఇక సమస్య ఏమీ లేదని, కచ్చితంగా ఆడాలని చెప్పారు. మీ వల్లే మేం ఆ మ్యాచ్ ఆడాం" అని అధ్యక్షుడికి నఖ్వీ కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 15న జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, ఓపెనర్ ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77 పరుగులు) మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో 20 ఓవర్లలో 175 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 114 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో భారత్ వరుసగా మూడు గెలుపులు సాధించి సూపర్-8 దశకు అర్హత సాధించింది. మరోవైపు, ఈ ఓటమితో పాకిస్థాన్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను ఐసీసీ తప్పించడంతో, వారికి మద్దతుగా పాక్ ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని మొదట హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, శ్రీలంక అధ్యక్షుడి దౌత్యపరమైన చొరవతో చివరి నిమిషంలో ఈ వివాదం సద్దుమణిగింది.

# నా దుడ్లతోనే మ్యాచ్ చూస్తిని.. నీవేమైనా ఇచ్చావా జగన్?

మొదటి పేజి తరువాయి

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైసీపీ అనుకూల మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఘాటు రిప్లై ఇచ్చారు. "ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సొమ్ముతో విదేశీ ప్రయాణాలు చేశానన్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చకు వైసీపీ మళ్లీ పట్టుబడుతోంది. నిన్న ఈ విషయమై వైసీపీ తీర్మానం ఇవ్వగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. నేడు కూడా అదే సీన్ రిపీట్ అయింది. ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చకు తీర్మానాన్ని ఇవ్వగా మోషేన్ రాజు డిస్మిస్ చేశారు. దీంతో మండలి విపక్ష నేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "టీటీడీలో ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చించాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీలో ఈ వ్యవహారంపై చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. అందుకే మండలిలో చర్చకు మేము డిమాండ్ చేస్తున్నాం" అన్నారు. బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీ లాబీలో నిర్వహించిన చిట్ చాట్‌లో స్పందించారు. "శాసనమండలిలో ఉన్న వైసీపీ సభ్యులపై బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు. వైసీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు వేర్వేరుగా వాయిదా తీర్మానాలు ఇచ్చారు. ఒకరు లడ్డూ కల్తీపై చర్చించాలని, మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చించాలని అడిగారు. ఈ ఇద్దరు ఎమ్మెల్సీల్లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి" అని వ్యాఖ్యానించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## నగర మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని స్థానిక 43వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.4.80 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా నగరంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 43 వ డివిజన్ కార్పొరేటర్ బీజే క్లెమెంట్, నాయకులు కటుకూరి సతీష్ రెడ్డి, డీఈం శ్రీనివాస్, ఏఈ శ్యామా, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని స్వాగతిస్తూ మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# త్రివేణి లో “మీట్ అండ్ గ్రీట్ విత్ డైరెక్టర్”



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి పాఠశాలలో రాబోయే పదవ తరగతి పరీక్షలలో పిల్లలను సన్నద్ధులను చేయుటకై “మీట్ అండ్ గ్రీట్ విత్ డైరెక్టర్” అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని తన స్వ అనుభవాలని పిల్లలకు వివరిస్తూ త్రివేణి పిల్లలు సమాజంలో మంచి లక్షణాలున్న వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు ఎంచుకున్న రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ఎంత ఎత్తుకు ఎదిగిన కన్న తల్లిదండ్రులను అలాగే గురువులను గుర్తుంచుకొని వారిని ప్రతినిత్యం స్మరించుకోవాలని తెలిపారు. ఇతరులకు ఎల్లవేళలా సహాయం చేస్తూ “కలిసి ఉంటే కలదు సుఖం” అనే నానుడి నిజం చేయాలని, పట్టుదలతో మనం ఎంచుకున్న మార్గంలో ముందుకు వెళ్లాలని “కృషితో నాస్తి దుర్భిక్షం”అనే త్రివేణి పాఠశాల నినాదాన్ని నిజం చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా త్రివేణి పాఠశాల యొక్క పూర్వ విద్యార్థులు ఐఐటి మెయిన్స్ ఎగ్జామ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వి ఎస్ ఎస్ లక్ష్మి, మోక్షిత సాయి, సాయి సాత్విక మరియు వెంకటేశ్వర్లను అభినందించి సత్కరించారు భవిష్యత్తులో అడ్వాన్స్ ఎగ్జామ్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యున్నత ఐఐటిలో చదివి భవిష్యత్తుని బంగారు మయంగా మలుచుకోవాలని దీవించారు. ఇట్టి కార్యక్రమంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు, అర్చన ఠాకూర్, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






# ఎన్ఎస్ఎస్ యువజన ఉత్సవాలలో నేలకొండపల్లి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

## పలు బహుమతులు గెలిచిన విద్యార్థులు

## ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్ఎస్ఎస్ జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా జరిగిన పోటీలలో నేలకొండపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో బహుమతులు పొందారని కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఖమ్మం ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు–2026 ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ యువజన ఉత్సవాలలో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. ఈ పోటీలలో గెలిచిన విజేతలకు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. పోటీలలో భాగంగా దేశభక్తి కవిత్వ రచనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్.కె. రిజ్వానా(బీఎస్సి ఎమ్ పిసీఎస్ ద్వితీయ సంవత్సరం) మొదటి బహుమతి పొందారు. డప్పు వాయిద్యంలో బీఎస్సీ బిజెడ్సి విద్యార్థి ఎమ్.ఉపేందర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. పాటలపోటీ(సోలో) లో బి.కాం విద్యార్థిని పి.దుర్గాభవాని ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా బృంద నృత్య ప్రదర్శనలో కళాశాలకు చెందిన వై.లిఖిత, బి.రోజా ఎం. మౌనిక, జి.గాయత్రి జి.త్రివేణి, ఆర్. శిరీష, జి.వేణులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ఆపదమిత్ర శిక్షణ ఎంతో అవసరం

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ ములగారం




ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో “యువ ఆపదమిత్ర ట్రైనింగ్ ప్రోగ్రామ్” ప్రారంభించడం జరిగింది. ఈ ప్రోగ్రాం వారం రోజులపాటు(18-02-2026 ~శీ 24-02-2026) జరుగుతుంది. సుమారు వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ట్రైనింగ్ ప్రోగ్రామ్ కి రావడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ని ప్రారంభించిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. కుమార్ ములగారం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సివిక్ సెన్స్ అండ్ కామన్ సెన్స్ కలిగి ఉండాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్, ప్రొఫెసర్ నగేష్ మాట్లాడుతూ ఆపద సమయాల్లో ఎలా రిస్క్ చేయాలనే విషయాలను ఈ వారం రోజులు పాటు తెలియజేస్తారని వాలంటీర్లు అవకాశాన్ని చక్కగా వినియోగించు కోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వారం రోజులపాటు ట్రైనింగ్ ప్రోగ్రామ్ కి విచ్చేసిన వాలంటీర్లు అందరూ మంచిగా ట్రైనింగ్ పొంది ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఉస్మానియా యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఏపీఓ.అజయ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయ ఉషారాణి, ఖమ్మం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఎన్ స్వాతి, స్టాఫ్ పాల్గొన్నారు.



# నేటికీ అమృత వాక్కులుగా ప్రకాశిస్తున్న వేమన పద్యాలు

## ‘విజ్ఞాన్’ లో ఘనంగా యోగివేమన జయంతి



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: సుప్రసిద్ధ తెలుగు కవి యోగివేమన 17వ శతాబ్దంలో రచించిన పద్యాలు నేటికీ అమృతవాక్కులుగా ప్రకాశిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లెందులోని 13వ నెంబర్ బస్తీలో గల ‘విజ్ఞాన్’ విద్యా సంస్థలో బుధవారం యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ యోగివేమన ‘విశ్వదాభిరామ వినురవేమ’ అనే మకుటంతో, ఆటవెలది ఛందస్సులో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఎన్నో సాంఘిక, ఆధ్యాత్మిక పద్యాలను రచించారన్నారు. కడప జిల్లాలో జన్మించిన వేమన అచలయోగ సిద్ధాంతాన్ని బోధిస్తూ పద్యాల ద్వారా సమాజంలో చైతన్యం కలిగించారన్నారు. బాల్యంలో ఒక నిర్దిష్ట సంఘటన తర్వాత ఆయనలో తీవ్ర పరివర్తన వచ్చి ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లారని స్పష్టం చేశారు. యోగి వేమన పద్యాలు అత్యంత సరళమైన తెలుగు భాషలో ఉంటాయని, ఆయన రాసిన వేలాది పద్యాలు ఆ కాలంలోని సామాజిక అసమానతలు, నిత్య జీవిత సత్యాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. వేమన కులమత భేదాలను, మూఢాచారాలను ఖండించారని మానవత్వమే ముఖ్యమని, ఆత్మజ్ఞానమే అసలైన యోగమని బోధించారని, ఆయన పద్యాలు నేటికీ నిత్యజీవితంలో నీతి వాక్యాలుగా నిలిచిపోయాయని వివరించారు. 19వ శతాబ్దంలో సిపి. బ్రౌన్ వేమన పద్యాలను సేకరించి వాటిని ఆంగ్లంలోకి అనువదించి, ముద్రించి ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు.వేమన రాసిన అద్భుతమైన పద్యమైన ‘అల్పుడెపుడు పలుకు ఆడంబరముగాను సజ్జనుండు పలుకు చల్లగాను కంచు మ్రోగినట్లు కనకంబుమ్రోగునా విశ్వదాభిరామ వినురవేమ’ భావాన్ని తెలియజేస్తూ పలుకు నేర్చిన ప్రతి పిల్లవాడూను నేర్వదగిన మొదటి పద్యమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి .నర్సయ్య మాట్లాడుతూ వేమన రాసిన నీతి పద్యాలు కాలాతీతమైనవని, వాటిని నిత్యజీవితానికి అన్వయింపజేసుకుని పిల్లలు సత్పరివర్త పరాయణులుగా నైతిక విలువలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొంటూ తమ విద్యార్థులచే యోగివేమన రాసిన పద్యాలను చదివించి అందులోని భావాలను గ్రహింపజేశారు.

# చర్చ్ కాంపౌండ్ బుడ్జీమరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన

## నగర మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని చర్చ్ కాంపౌండ్ బుడ్జీ మరమ్మతు (ఎక్స్పెన్షన్ జాయింట్స్) పనులకు బుధవారం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. ప్రజల రాకపోకలకు కీలకంగా ఉన్న ఈ బుడ్జీని మరింత బలపరిచి, సురక్షితంగా మార్చేందుకు మరమ్మతు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగరంలో పాడైపోయిన మౌలిక వసతులను దశలవారీగా పునరుద్ధరించి, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కొండాపూర్ లో తొలి గ్రామసభ నిర్వహణ



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 18.: సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. సర్పంచ్ మానసశ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నరు. గ్రామభివృద్ధి కార్యక్రమలు, ప్రజ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నగర మేయర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ఇరవై ఏడవ డివిజన్‌లో శ్రీనివాస్ నగర్లో జరుగుతున్న సీసీ డ్రైనేజ్ నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ ముప్పై మూడు, ముప్పై నాలుగు కూడళ్లలో ఏర్పాటుచేసిన మూడు బొమ్మల నిర్మాణ పనులను పరిశీలించారు. నగర సౌందర్యాన్ని పెంపొందించే భాగంగా చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నగరంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని మేయర్ తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు 33 వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి, నాయకులు రుద్ర గాని ఉపేందర్, లక్కీ ఉపేందర్, ఏ ఈ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల పనితీరును పరిశీలించిన విద్యార్థులు

## త్వరలో పోలవరం సందర్శనకు అవకాశం

## విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలి - స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి,” నేటి శుభోదయ” ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా బుధవారం విద్యార్థుల కోలాహలం నెలకొంది. భావి భారత పౌరులైన విద్యార్థులకు చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల రూపకల్పన ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఈ పర్యటనలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ఈ విజ్ఞాన యాత్రలో భాగంగా ఇప్పటివరకు దాదాపు 1400 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించడం విశేషం. సభలో ప్రజా సమస్యలపై జరిగే చర్చలను, సభా వ్యవహారాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. సభా విరామ సమయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి వారితో ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు ఆయన ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అసెంబ్లీని వీక్షించిన విద్యార్థులకు త్వరలోనే పోలవరం ప్రాజెక్టును కూడా సందర్శించే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఉద్యోగం చేస్తే కుటుంబానికే పరిమితం అవుతారని, రాజకీయాలలోకి వస్తే ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కుతుందని వారికి ఉద్బోధించారు. నియోజకవర్గాలవారీగా వచ్చిన విద్యార్థులతో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రత్యేకంగా కలిసి గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, శాసనసభ్యులు బోడె ప్రసాద్, అమ్మిశెట్టి సురేంద్రబాబు, వెనిగండ్ల రాము, సుందరపు విజయ్ కుమార్, బొమ్మిడి నాయకర్, బండారు శ్రావణి, యార్లగడ్డ వెంకట రావు తదితరులు పాల్గొని విద్యార్థులను ఆత్మీయంగా పలకరించారు. చట్టసభల వాతావరణాన్ని నేరుగా చూడటం తమకు ఎంతో జ్ఞానాన్ని, కొత్త స్ఫూర్తిని ఇచ్చిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# 24, 25, 26 తేదీల్లో శాసనసభ్యులు క్రీడా పోటీలు

## ట్రోఫీలు, ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష





అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి,” నేటి శుభోదయ” ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీలు) నిర్వహించనున్న ప్రత్యేక క్రీడా పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరపాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నిరంతరం రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని పంచేలా ఈ క్రీడోత్సవం ఉండాలని, ఏర్పాట్లు పక్కాగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రీడల ఎంపిక, విజేతలకు అందించే ట్రోఫీలు, మరియు వారికి అందించే ప్రత్యేక క్రీడా దుస్తుల (జెర్సీల)పై లోతుగా చర్చించారు. పరుగు పందెం, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, క్రికెట్, టెన్నికాయిట్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, పికిల్ బాల్ వంటి క్రీడలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాస్, ఆదిరెడ్డి శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, సాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. క్రీడల నిర్వహణ విజయవంతం చేయడానికి వారు పలు సూచనలు చేశారు.

# రావిర్యాల - సూర్యగిరి ఎల్లమ్మ - సర్దార్ నగర్ రోడ్డుకు మహర్దశ కేఎల్ఆర్

## రూ. 4 కోట్ల నిధుల అనుమతులకు కేఎల్ఆర్ కృషి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కెఎల్ఆర్ మాట్లాడుతూ..నిత్యం రద్దీగా ఉండే రావిర్యాల - సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం రోడ్డుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహర్దశ వచ్చింది. పెద్ద చెరువు పక్కన ఉండే రోడ్డు పనులు, విస్తరణ, మరమ్మతులకు రూ. 4 కోట్ల నిధులు వచ్చేలా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషి చేశారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి రావిర్యాల - సర్దార్ నగర్ రోడ్డు విస్తరణకు అనుమతులు వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న బీఆర్ఎస్ పాలనలో ఎన్నో సార్లు మొర పెట్టుకున్నామని రావిర్యాల - సర్దార్ నగర్ ప్రజలు తెలిపారు. కనీసం స్పందించలేదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రావిర్యాల పెద్ద చెరువు తూము, రోడ్ల విస్తరణ కార్యక్రమాలన్నీ కేఎల్ఆర్ సహకారంతో చేసుకుంటున్నామని తుక్కుగూడ జిహెచ్ఎంసి డివిజన్ నాయకులు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

# డంపింగ్ యార్డ్ తొలగింపు చేయాలి

## కమిషనర్ మున్వర్ అలీ కి 32 వ డివిజన్ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వినతి



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: 32 వ డివిజన్లోని స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు పెద్ద తండాలోని 26వ డివిజన్ గల ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ మున్వర్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్టలు గుట్టలుగా పారబోస్తున్న చెత్త, వ్యర్థాలతో చెరువు కలుషితమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 31, 32 డివిజన్లతోపాటు మంచినీటి రక్షిత పథకం ద్వారా నీరందుతున్న ప్రాంతాలు కలుషిత నీటిని తాగాల్సి వస్తుందన్నారు. అలాగే చెత్త వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లడంతోపాటు కాలుస్తుండటంతో పొగ గాలిలోకి వెళ్లి వాయు కాలుష్యం జరుగుతుందన్నారు.అలాగే స్మశాన వాటిక చుట్టూ పెరిగిన ముళ్ళ చెట్లు, కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించవలసిందిగా కోరారు. స్మశాన వాటికలో నీటి సరఫరా, మరుగుదొడ్లకు మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ పరిష్కారం చేస్తానని, హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన బడ భీంగల్ విద్యార్థి




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 18.: భీంగల్ మండలం బడా భీంగల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని డి.విజ్ఞ రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు ఎంపికైందిని. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయిలో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి ఈ అవకాశం దక్కించుకున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ భూపతి తెలిపారు. ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో విజ్ఞ పాల్గొంటుందని పేర్కొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ప్రారంభమైన 15 రోజుల ఇన్‌ఫోసిస్ శిక్షణా తరగతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఐ.సి.టి. అకాడమీ, ఇన్‌ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా తమ కళాశాల విద్యార్థులకు పైథాన్ వెబ్ డెవలప్‌మెంట్ పై 15 రోజుల శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సి.యస్.ఆర్.) ద్వారా ఇన్‌ఫోసిస్ ఫౌండేషన్ ఈ శిక్షణను అందిస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాఫ్ట్ వేర్ రంగంలో పైథాన్‌కు ఉన్న ఆదరణ దృష్ట్యా ఈ శిక్షణను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి. అకాడమీతో అవగాహనా ఒప్పందం ద్వారా ఈ శిక్షణను అందిస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు.




శిక్షణలో బాగంగా మొదటి 3 రోజులు సాఫ్ట్ స్కిల్స్ పై, మిగిలిన 12 రోజులు పైథాన్ వెబ్‌డెవలప్‌మెంట్ పై శిక్షణను అందిస్తారని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షలను నిర్వహించి సర్టిఫికెట్స్ అందిస్తారని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. "ఫినిషింగ్ స్కూల్ ఫర్ ఎంప్లాయబిలిటి" పేరుతో నిర్వహించే ఈ శిక్షణా తరగతులు 100 గంటలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. 20 గంటలు సాఫ్ట్‌స్కిల్స్, 80 గంటలు పైథాన్ పై శిక్షణను ఇవ్వనునట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్‌లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలలో సైతం పైదాన్ ఉపయోగిస్తారని, వెబ్‌డెవలస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు అందుకోవచ్చని సూచించారు. ఎంపిక చేయబడిన 65 మంది విద్యార్థులకు ఈ శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. తమ కళాశాలను ఎంపిక చేసి తమ విద్యార్థులకు ఈ అవకాశాన్ని ఇచ్చిన ఐ.సి.టి. అకాడమీ రిలేషన్‌షిప్ మెనేజర్ గౌస్‌పాషాను ప్రత్యేకంగా అభినందించారు. తొలుత కృష్ణ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 18.: ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప బృందం సందర్శించింది. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వసతులను, బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రసవాల గది, ల్యాబ్, ఫార్మసీ, ఓపి, ఐపి, విభాగాలతో పాటు రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తారని పేర్కొన్నారు.

## ఇన్ఫో సెస్, ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో ఈ - కామర్స్ పై సర్టిఫికెట్ కోర్స్ నిర్వహణ ప్రారంభం "




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు బుధవారం ఇన్ఫోసిస్, ఐటిసి అకాడమీ వారి ఆధ్వర్యంలో 15 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. డిగ్రీ అనంతరం విద్యార్థినిలు ఉద్యోగాలలో స్థిరపడటానికి కావలసిన నైపుణ్య శిక్షణను కలిగి ఉంటే సులభంగా ఉద్యోగాలు పొందవచ్చని దీనికి కావలసిన శిక్షణ రెండు వారాల్లో పూర్తిచేసి వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్, అర్థశాస్త్ర, కామర్స్ విభాగం సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.




ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏజే రామారావు, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్, అర్థశాస్త్ర విభాగ అధిపతి శ్యామల దేవి,ప్రొఫెసర్ చేకూరి రమేష్, కామర్స్ అధ్యాపకులు రాజేష్, సూర్యలక్ష్మి, షేక్ గౌస్ పాషా సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ ఐ సి టి అకాడమీ, పూర్ణిమ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ పాల్గొన్నారు.

## సితాయిపేటలో తొలి గ్రామసభ నిర్వహణ



నిజాంబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 18.: ధర్పల్లి మండలం సితాయి పేట గ్రామంలో బుధవారం సర్పంచ్ సిహెచ్.భూమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించిన ఆదాయ, వ్యయల వివరాలను సర్పంచ్ ప్రజల ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో జెల్ పల్లి డివిజన్ 65 ని ఎస్సీ కి కేటాయించాలి

### రాబోయే ఎన్నికలలో జెల్ పల్లి డివిజన్ 65ని ఎస్సీ కి కేటాయించాలి

### యంజల దేవేందర్ మాదిగ యంజల శివకుమార్ మాదిగ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి లో.. ఎమ్మార్పీఎస్ జెల్ పల్లి ఇంచార్జ్ హిమ్జాల శివకుమార్ మాదిగ, మరియు అధ్యక్షులు ఎంజాల దేవేందర్ మాదిగ,లు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో జెల్ పల్లి డివిజన్ 65 ని ఎస్సీ కి కేటాయించాలని జల్పల్లి డివిజన్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ ఎంజాల శివకుమార్ మాదిగ ఎన్నికల కమిషన్ ని కోరారు జనాభా ప్రాతిపదికన ఏ జనాభా ఎక్కువ ఉంటే వారికి జనాభా ప్రకారం ఎమ్మార్వో ఎండిఓ కలెక్టర్ రిజర్వేషన్లను కేటాయించాలని కోరారు

## కల్లూరు మండలంలో మామిడి తోట, ఆయిల్ పామ్ పంటల పరిశీలన



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం వి మధుసూదన్ ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు మండలంలోని హనుమాతండాలో బానోత్ రాందాస్ మామిడి తోటను సందర్శించారు. ప్రభుత్వ రాయితీపై ఏర్పాటు చేసిన ఫ్రూట్ బ్యాగ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్రూట్ బ్యాగ్స్ కట్టడం వల్ల మామిడి కాయల నాణ్యత పెరగడంతో పాటు చీడపీడల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. మిగతా రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



తదుపరి పెద్దకోరుకోండి గ్రామంలో దేవభక్తిని రవి సాగుచేస్తున్న ఆయిల్ పామ్ పంటను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటలో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్, డ్రిప్ ఇరిగేషన్, ప్లాస్టిక్ క్రేట్స్, నీటి కుంటల నిర్మాణానికి అందిస్తున్న రాయితీలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నగేష్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, స్కిప్పర్ కంపెనీ ప్రతినిధులు నరేష్, సుమన్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు గాలికి.. 26 నెలలైనా తీరని మహిళల, వృద్ధుల నిరీక్షణ

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...?ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం కొలువుదీరి 26 నెలలు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల అమలులో దారుణమైన జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. బుధవారం ?విలేకరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో ఆయన ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ ఈ క్రింది డిమాండ్లను లేవనెత్తారు: ప్రతి నెల మహిళలకు ?2500 మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 26 నెలలు గడిచినా ఆ ఊసే ఎత్తకపోవడం మహిళా లోకాన్ని వంచించడమే. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య పింఛన్ ?4000లకు, దివ్యాంగుల పింఛన్ ?6000లకు పెంచుతామని ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం, చదువుకునే



అమ్మాయిలకు స్కూటీలంటూ ఇచ్చిన హామీ ఏమైంది? పెరిగిన ధరలతో అల్లాడుతున్న సామాన్యులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం, కాలయాపన చేస్తూ తత్సారం చేయడం అన్యాయం. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పింఛన్లు ఇవ్వడంపై సాక్షాత్తూ హైకోర్టు ప్రశ్నించే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. తెలంగాణ సాధనలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. "ఎన్నికల హామీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను మోసం చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఇప్పటికైనా ప్రభుత్వం కుంటి సాకులు మానుకొని, తక్షణమే పెంచుతామన్న పింఛన్లను మరియు మహిళలకు ఇస్తామన్న నగదును విడుదల చేయాలి. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ లో నైన మహిళలకు, వృద్ధులకు, దివ్యాంగులకు,ఉద్యమకారులకు,రైతులకు ఇచ్చిన హామీలు అమలయ్యేలా కేటాయింపులు చెయ్యాలని అన్నారు. లేనిపక్షంలో రాజకీయ పార్టీగా ఎర్పడుతున్న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని కప్పాటి పాండురంగా రెడ్డి హెచ్చరించారు. కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# రంజాన్ మాసం వరాల వసంతం

ఖమ్మం, నేటి శుభోదయ ::: పవిత్ర రమజాన్ అత్యంత శుభప్రదమైన మాసం శుభాల సిరులు వర్షంచే వరాల వసంతం. ఈ మాసంలోనే పవిత్ర అంతిమ దివ్య ఖుర్‌ఆన్ అవతరించింది. ఇది సమస్త మానవాళికి మార్గదర్శిని. ఈ మాసంలోనే రోజా వ్రతం విధిగా నిర్ణయించబడింది. వేయి మాసాల కన్నా విలువైన రాత్రి అని చెప్పబడిన 'లైలతుల్ ఖద్ర్' ఉంది. ఈ మాసంలో చేసే ఒక్క సత్కార్యానికి అనేక రెట్లు అధికంగా పుణ్యఫలం లభిస్తుంది. ఒక విధిని ఆచరిస్తే డెబ్బై విధులు ఆచరించిన దానితో సమానమైన పుణ్యం లభిస్తుంది. సమాజంలో మంచి మార్పు కనిపిస్తుంది. 'ఫిత్రా' ఆదేశాలు కూడా ఈ మాసంలోనే అవతరించాయి. ఫిత్రా అన్నది పేదసాదల హక్కు, ఫిత్రాల వల్ల వారికి ఆర్థికంగా కాస్త ఊరట లభిస్తుంది. జకాత్ కూడా ఈ మాసంలోనే చెల్లిస్తారు. ఇది కూడా పేదసాదల ఆర్థిక అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది. 'తరావీహ్' నమాజులు కూడా ఈ మాసంలోనే ఆచరించబడ తాయి. అదనపు పుణ్యాలు మూటగట్టుకోవడానికి ఇదొక సువర్ణా వకాశం. ఈ పవిత్ర మాసంలో ఎవరైతే ధర్మనిష్టతో ఆత్మ పరిశీలనతో పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తారో






వారు గతంలో చేసిన పాపాలను అల్లాహ్ మన్నిస్తాడు. సహనం వహించవలసిన నెల రమజాన్, రమజాన్ మాసం సహనం, నిగ్రహం పాటించవలసిన నెల, సహనానికి ప్రతిఫలం స్వర్గం. ఇది సమాజంలోని ఉపేక్షితుల పట్ల, బాధితుల పట్ల సానుభూతిని చూపించాల్సిన నెల. శారీరక సాధనాలు, ఆరాధనలు, ఉపవాసనలు, గ్రంథ పారాయణాలు మనిషి అంతర్యంలో పరివర్తన తెస్తాయి. మనిషి ఆలోచనా తీరు మారుతుంది. ఉన్నత ప్రమాణాలు అలవడతాయి. ఫలితంగా మునిషి ప్రవర్తనలలో నైతికత, మంచితనం, ప్రశాంతత, నిష్టా గరిష్టత, పదాచారం చోటుచేసుకుంటాయి. మనిషి ఆధ్యాత్మికతకు, సర్వతోముఖాభివృద్ధికి, మనోవికాసానికి రమజాన్ దారి చూపిస్తుంది. ఇది విశ్వప్రభువు సందేశమైన దివ్య ఖుర్‌ఆన్ ను మానవాళికి ఈ మాసంలోనే అందించింది. ఈ అంతిను దివ్య ఖుర్‌ఆన్ ఆవతరం సాధారణ విషయం కాదు. అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న ఆనాటి అరబ్బులను విజ్ఞాన పథంలోకి మార్చి, వారిని విద్యా పోషకులుగా, క్రమశిక్షణా దురం ధరులుగా సంస్కారవంతులుగా చేసింది. బాధితులు, అణగారిన వారి కోసం, పోరాడే వారిగా మనుమల్ని తీర్చిదిద్దింది. పవిత్ర ఖుర్‌ఆన్ అవసరార్థుల కోసం, ప్రేరణాత్మక, విప్లవాత్మకమైన జీవన విధానాన్ని, నిరాడంబరమైన నైతిక జీవితాన్ని ప్రపంచానికి అందించింది.

### సౌమ్ అంటే ఉపవాసం

ఉపవాసాన్ని అరబీ భాషలో 'సౌమ్' అంటారు. దీని అర్థం 'ఆగి పోవడం', 'నియంత్రించుకోవడం'. ఈ నెలలో ఆహారపదార్థాలను కొంచెం దూరంగా ఉండటమే కాదు. తమను తాము చెడు నుంచి కూడా దూరంగా ఉంటారు.

### ఫిత్రా నిరుపేదల హక్కు

ఫిత్రా దానం పేదల పాలిట పెన్నిది. వారు పండుగ పూట పస్తు లుండకుండా అందరితో పాటు వారు కూడా సంతోషంగా పండుగ పూట గడిపేందుకు దైవం దీన్ని విధిగా చేశాడు. ఫిత్రా దానం వల్ల మూడు ప్రయోజనాలు కలుగుతాయి. ఒకటి విశ్వాసి మాత్రం ఫిత్రా చెల్లించి తన ఆనందాన్ని ప్రకటిస్తూ అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. రెండు, ఉపవాసస్థితిలో జరిగిన పొరపాట్లు ఫిత్రా చెల్లించడం వల్ల దూరమవుతాయి, మూడు, ఇది నిరుపేదల ఇళ్ళల్లో సంతోషాన్ని, ఆనందాన్ని నింపుతుంది. వారు సంతోషంగా పండుగ జరుపుకునేందుకు ఉపయోగపడుతుంది.

### అసమానతలను తొలగించే సాధనం జకాత్


జకాత్ అన్న పదం 'జకీ' నుంచి వచ్చింది. జక అంటే అర్థం పెరుగుట, ఎదుగుట, వృద్ధి చెందుట, అభివృద్ధి, వ్యాపించుటం మొదలైనవి. జకాత్ అంటే ప్రతి ధనవంతుడు తన ధనం నుండి కొంత ధనాన్ని అవసరమైన వారికి ఇవ్వడం. నిర్ణీత సమయంలో, నిర్ణీత ధనంనుండి నిర్ణీత ప్రజల కొరకు ఇచ్చే ధనమే జకాత్

### తరావీహ్ నమాజ్

రమజాన్ నెలలోని తరావీహ్ నమాజు పుణ్యం రీత్యా ఎంతో ఘనమయిన నమాజు. దాన్ని నెరవేర్చమని హదీసుల్లో తాకీదు చేయబడింది. అయినప్పటికీ అది నఫిల్ నమాజు మాత్రమే. ఈ నఫిల్ నమాజును రమజాన్ నమాజుగా పేర్కొనటం జరిగింది. కాని తర్వాతి కాలంలో ఇది 'తరావీహ్ నమాజ్'గా నామాంతరం జరిగింది. తరావీహ్ అనేది తర్వీహ్ అనే పదానికి బహు వచనం. తరావీహ్ అంటే విశ్రాంతి, విరామం అని అర్థం. మహాప్రవక్త(స) అనుచరులు ఆయన సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజు చేసేవారు. ఆ విధంగా నాలుగు రకాతుల తరువాత కాసేపు విశ్రాంతి తీసుకునేవారు. ఎవరయితే ధర్మనిష్టతో ఆత్మ పరిశీలనతో పరలోక ప్రతిఫలా పేక్షతో తరావీహ్ నమాజ్ చేస్తాడో అతడు పూర్వం చేసిన అపరా ధాలను అల్లాహ్ క్షమిస్తాడు. (ముత్తఫకున్ అలైహి) దైవప్రవక్త(స)రమజాన్ మాసం చివరి పదిరోజులు ఏతెకాఫ్ చేసే వారని అబ్దుల్లా బిన్ ఉమర్(ర) తెలిపారు. (బుఖారీ, ముస్లిమ్) హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించారు: దైవ సందేశహరులు (స) రమజాన్ చివరి పది రోజులు రాగానే రాత్రిళ్ళు ఇతోధికంగా జాగరణ చేసి దైవారాధనలో గడిపేవారు. తన సతీమణుల్ని కూడా మేల్కొలిపేవారు. అధికోత్సహంతో దైవారాధనలో నిమగ్నులయ్యే వారు. ఫిబ్రవరి 19 ( గురువారం ) నుండి రంజాన్ మాసం ఆరంభం కానుంది.


## ప్రధాని, రాష్ట్రపతి నుంచి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### రామసహాయంకు అత్యున్నత స్థాయి గౌరవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫిబ్రవరి 19న ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగానే ప్రత్యేకంగా లేఖలు పంపి అభినందనలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన సందేశంలో దేశ అభివృద్ధి, సమగ్ర పురోగతికి రఘురాం రెడ్డి సేవలు కీలకమని పేర్కొన్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కూడా తన సందేశంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి అంకితభావంతో కొనసాగుతున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రధాని, రాష్ట్రపతిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశ అత్యున్నత నాయకుల ఆశీర్వాదాలు తనపై ఇంకా బాధ్యతను పెంచాయని, ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతానని అన్నారు.

## ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు కు ఘన సన్మానం




ముత్తారం:నేటిశుభోదయ- 18 : ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ను వారి చిన్ననాటి మిత్రులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకొన్న స్నేహితుడు,చిన్ననాటి నుండే సేవాభావం కలిగిన రవీందర్ రావు,ముత్తారం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి,గ్రామ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం మాకు ఎంతో గర్వకారణం అన్నారు.అనంతరం సన్మానం స్వీకరించిన సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ,చిన్ననాటి మిత్రులు చూపిన ప్రేమాభిమానాలు తనను మరింత బాధ్యతతో పనిచేయాలనే తపన కలిగించాయని,తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని,స్నేహితుల ఆశీస్సులు గ్రామ ప్రజల సహకారమే తన బలమని అన్నారు.ఈ కార్యక్రమంలో భూపెల్లి మొగిలి,రాగుల మొగిలి,రాపల్లి ధర్మలత తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం

### ప్రజలందరికి అందుబాటులో ఉండి మంచి పాలన అందించాలి

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు





గజ్వేల్ నియోజకవర్గం 18 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లకు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి సీతారాములు ఫొటో రామకోటి పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతో 5 సంవత్సరాల పాటు ప్రజలందరికి అందుబాటులో ఉండి మంచి పాలన అందించాలని కోరారు. ప్రతి రోజు రామకోటి పుస్తకంలో రామ నామాలు లిఖించి మేము చేపట్టే 1000కోట్ల లిఖిత మహాయజ్ఞంలో మీరు పాల్గొని శ్రీరాముని అనుగ్రహం పొందాలన్నారు. త్వరలో నిర్వహించే గోటి తలంబ్రాల కార్యక్రమంలో భాగస్వాములవ్వాలన్నారు. సన్మాన గ్రహీతలు 7వ వార్డు కౌన్సిలర్ మన్నే విష్ణువర్ధన్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ వెల్దండి నరసింహారెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్,15వ వార్డు కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన



ముత్తారం:నేటి శుభోదయ-18: ముత్తారం మండలానికి చెందిన జిల్లెల్లపల్లి గ్రామ నూతన గ్రామపంచాయతీ భవనానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో బుధవారం గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం ఆధ్వర్యంలో ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,గ్రామపంచాయతీ భవన నిర్మాణం గ్రామానికి ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుపై తప్పుడు ప్రచారం చేస్తే తాటతీస్తాం

### సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్



గజ్వేల్, 18 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: తూప్రాన్ మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్లను ఎంపీ రఘునందన్ రావు అమ్ముకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ ఇంచార్జ్ ప్రతాపరెడ్డికి బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముగ్గురు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీకి అమ్మినట్లు ప్రతాపరెడ్డి చేస్తున్న ప్రచారంలో నిజం లేదని, దానికి సంబంధించి ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ప్రతాపరెడ్డి గతంలో టిడిపి నుండి కాంగ్రెస్‌లోకి వచ్చి హరీష్ రావు, కేటీఆర్ పై విమర్శలు చేశారని, కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి బిఆర్ఎస్‌లో చేరి కేవలం డబ్బు సంపాదనకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రతాప్ రెడ్డి ఒక బ్రోకర్ లా వ్యవహరిస్తున్నారని, పార్టీ పేరు చెప్పుకొని ఫామ్ హౌస్ డబ్బులతో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. కోట మైసమ్మ సాక్షిగా నీ అంతు చూస్తాం. ఇంకొకసారి ఎంపీ రఘునందన్ రావుపై నోరు పారేసుకుంటే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, 4వ వార్డ్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కమ్మరి శ్రీను, నాయిని సందీప్, వెంకట్ రెడ్డి, సురేష్, శివకుమార్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం : ఎంపీ వద్దిరాజు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ ఎంపీ, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్ పై పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందునే సుమన్ పై అక్రమ కేసులు పెడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు పాలకుల మెప్పు పొందేందుకు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడం శోచనీయమన్నారు.బెదిరింపులు,అదిరింపులు,వేధింపులు,దాడులు, అక్రమ కేసుల బనాయింపు, అరెస్టులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. సుమన్ పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిందిగా డీజీపీ శివధర్ రెడ్డిని ఎంపీ వద్దిరాజు కోరారు.

## ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



ఏలూరు, నేటి శుభోదయ ::: బుధవారం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఢిల్లీ లో ఉన్న కారణంగా, ఓఎస్డీ ఫణీంద్ర చేతుల మీదుగా చెక్కుల పంపిణీ నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆర్థిక సహాయం కోరుతూ ఎంపీ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 87 మంది లబ్ధిదారులకి 55 లక్షల సిఎం ఆర్ ఎఫ్ చెక్స్ పంపిణి చేశారు. తమ ఆరోగ్య సమస్య, ఆర్థిక పరిస్థితులు వివరించగానే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందేట్లు చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పలువురు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన లబ్ధిదారులు, వారి సహాయకులు, పార్టీ నేతలు పలువురు భారీగా తరలి రావడంతో శాంతి నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి, పోలవరం, ఏలూరు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ జి సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నడికుడ శివ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ మాట్లాడుతూ.. ఆల్ ఇండియా ఐఎన్టియుసి అధ్యక్షులు మరియు సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ జి సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా శాలువతో సన్మానించి మర్యాదపూర్వకంగా పుష్ప గిచ్చమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నడికుడ శివ మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షులు తోపాటు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొండూరు గణేష్ గ్రామ శాఖ అధ్యక్షులు నడికుడా కార్తీక్ కృష్ణ విక్రం మరియు ఐ ఎన్ టి సి సంబంధించిన నాయకులు అధిక సంఖ్యలో జన్మదిన వేడుకలలో పాల్గొనడం జరిగిందని శివ తెలియజేశారు

## నేరెడ్మెట్‌లో శివాజీ జయంతి వేడుకలకు ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానం




నేరేడ్ మెట్, ఫిబ్రవరి 18:(నేటి శుభోదయ): ఈటల రాజేందర్ను నేరెడ్మెట్ డివిజన్ పరిధిలో నిర్వహించనున్న ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలకు హాజరుకావలసిందిగా నిర్వాహకులు ఆహ్వానించారు. ఆర్కేపురం ప్రాంతంలో ఆదిదేవ్ అసోసియేషన్ మరియు హిందూ వాహిని, అలాగే డిఫెన్స్ కాలనీలో హిందూ ఏకతా యూత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న ఘనంగా నిర్వహించనున్న శివాజీ జయంతి ఉత్సవాల వివరాలను తెలియజేస్తూ ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సమాజంలో దేశభక్తి భావాలను పెంపొందించే కార్యక్రమాలుగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని, యువతలో చరిత్రపట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆర్కే శ్రీను, మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, రమేష్ గౌడ్, శ్యామ్, ఆకారం సాయి, సాయి ప్రవేశ్, మహేష్, బాబీ పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ప్రధానోపాధ్యాయులపై వేటు

### విధుల పట్ల నిర్లక్ష్యం, జిల్లా కలెక్టర్, డీఈవో ఆదేశాలధిక్కరణ విషయంలో మధిర గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతి ఆర్జెడి కి సరెండర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎంపీపీ ఎస్ గర్ల్స్ స్కూల్ కేబిఎస్ రాజు ను వేంసూర్ కు బదిలీ గతం లో తాను పనిచేసిన పాఠశాలల్లో కూడా అనేక ఆరోపణలు ఎదుర్కొన్న ప్రస్తుత గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతి

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ఉద్దేశపూర్వకంగానే విధులు పట్ల నిర్లక్ష్యం , కలెక్టర్, డీఈఓ ఆదేశాలు ఉల్లంఘించినందుకు మధిర గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతిని వరంగల్ ఆర్జెడి కి సరెండర్ అలానే ఎంపీపీ ఎస్ గర్ల్స్ స్కూల్ హెచ్ఎం నిధులు నిర్వహిస్తున్న కే భవాని శంకర్ రాజును మధిర నుండి వేంసూర్ కు బదిలీ చేశారు జిల్లా విద్యాశాఖ అధికారులు. మంగళవారం (ఏసీబీఎల్వో) ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ గర్ల్స్ హై స్కూల్ ను విజిట్ చేసిన సందర్భంలో విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారుల ఆదేశాలను ఉల్లంఘించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతిని వివరణ కోరగా సరైన సమాధానం



GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION DEPARTMENT

From
Chaitanya Jaini, M.A, B.Ed
District Educational Officer (FAC)
Khammam

To
The Regional Joint Director of
School Education, Warangal

Rc.No.1133/A9/Estt/2026,Dt:-17-02-2026

Sir,

Sub:- School Education – Khammam District – Visit of the Additional Collector (LB's), Khammam to the ZPSS(Girls) Madhira, Madhira Mandal on 17-02-2026 - Smt.N. Hymavathi, HM, ZPSS(Girls) Madhira, Madhira Mandal – Negligence in performing the legitimate duties – Requested to shift from the existing school – Regarding

Ref: Visit of Additional Collector (LB's), Khammam on 17-02-2026

***

I submit that, the Additional Collector, (Local Bodies), Khammam has informed that, during the visit to ZPSS(Girls) Madhira, Madhira Mandal on 17-02-2026, the following lapses have been observed

1. That, Smt.N. Hymavathi, HM, ZPSS Madhira (Girls), Madhira is failed to monitor the functioning of School properly.
2. That, the Smt.N. Hymavathi, HM, ZPSS Madhira (Girls), Madhira has not allotted the classrooms to the primary school which is running in the same premises even though the previous District Collector, Khammam has instructed to allot the un utilized rooms to the primary school.
3. While enquired about the functioning of the School, Smt.N. Hymavathi, HM, ZPSS Madhira (Girls), Madhira has answered in a discourteous manner and given improper explanations which caused a lot embarrassing to the authority which is unbecoming of such employee.
4. That, the individual is very negligence in performing his legitimate duties and spoiling the working atmosphere of the School.

Further, I submit that, the Additional Collector, (Local Bodies), Khammam has issued directions to shift Smt.N. Hymavathi, HM, ZPSS(Girls) Madhira, Madhira Mandal from the existing school.

Hence, the above facts are brought to the notice of the Regional Joint Director of School Education, Warangal to kindly take necessary action for shifting of Smt.N. Hymavathi, HM, ZPSS(Girls) Madhira, Madhira Mandal from the existing school.

Yours faithfully

District Educational Officer
Khammam

Copy submitted to the Additional Collector, (Local Bodies), Khammam for favour of information.
Copy to file.

తెలియజేయకపోవడంతో వరంగల్ ఆర్జెడీకి సరెండర్ చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు . ఆర్జెడి కి సరెండర్ చేయడానికి గల ముఖ్య కారణాలు. మధిర గర్ల్స్ హై స్కూల్ ఆవరణలోనే ఉన్న ప్రైమరీ స్కూల్ కు సరైన వసతులు లేకపోవడంతో గర్ల్స్ హై స్కూల్ కు సంబంధించిన భవనంలోని నిరుపయోగంగా ఉన్న గదులను ప్రైమరీ స్కూల్ కు ఇవ్వవలసిందిగా గతంలోనే కలెక్టర్, డీఈవోలు గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతికి ఆదేశాలు జారీ చేసిన లెక్క చేయలేదని దానితో పాటుగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు వరంగల్ ఆర్జెడి కి సరెండర్ చేస్తూ ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేశారు. గతంలో పని చేసిన పలు స్కూల్లో కూడా హైమావతి పై అనేక ఆరోపణలు ఉన్నాయి. బోనకల్ మండలం ముష్టికుంట్ల మధిర మండలం జిలుగుమాడులో విధులు నిర్వహించినప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అక్కడ ఉన్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అదేవిధంగా విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఎంపీపీఎస్ గర్ల్స్ స్కూల్ హెచ్ఎం కూరపాటి భవాని శంకర్ రాజును మధిర మండలం నుండి వేంసూరు మండలానికి డిప్యూటేషన్ పై వెల్లవలసిందిగా ఆదేశాలను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్డర్ ను జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ప్రభుత్వ అధికారులపై చర్యలు తప్పు అని ఉన్నతస్థాయి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## తోట కుటుంబం ఆధ్వర్యంలో 48వ డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ గణేష్ నగర్ ప్రాంతంలో ఘనంగా కేసిఆర్ (బాపు) జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 48వ డివిజన్లోని వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్ ప్రాంతాలలో తోట కుటుంబం ఆధ్వర్యంలో స్థానిక యూత్ కమిటీలతో బుధవారం ఘనంగా తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 72వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో ఉత్సాహంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం,బాణాసంచా కాల్చటం,డప్పు, కోలాటాలతో మహిళల నృత్యాలు, 72 కేజీల కేక్ కట్ చేయటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉన్న బిఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట దంపతులు రామారావు, గోవిందమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 యేండ్ల ఆకాంక్షను చావు నోట్లో పెట్టి కేంద్రం మెడలు వంచి భారత చిత్రపటంలో 29వ రాష్ట్రంగా తెలంగాణను తెచ్చిన ఘనత బాపు కేసిఆర్ దే అని అధికారం ఉన్నా లేకపోయినా తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజల గుండెల్లో నిక్షిప్తమై ఉన్న నాయకుడు కేసీఆర్ అని వారు మా



తెలంగాణ ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, వారి జీవన ప్రయాణం సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా డివిజన్ ప్రజలు యువత, బిఆర్ ఎస్ నాయకులు తోట రమేష్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్ మోటే కుమార్, వీరేందర్, రవీందర్ మహేష్, మధు, ఆకుల సత్యం, నిమ్మల నవీన్ తోకల ప్రభాకర్, శాసనాల మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశంలో నెలవంక దర్శనం.. నేటి నుంచే రంజాన్ పండుగ మాసం ప్రారంభం



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి18(నేటి శుభోదయ):ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18నుంచి ప్రారంభం కానుంది.సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు.అయితే రంజాన్ మాసం దాదాపు 31ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది.గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది.అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం.మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగా భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది.పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు.అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది.భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు.ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉపవాసాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఈ మేరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించింది.తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులు తమ విధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది.ఇక ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరంతర సాధన ద్వారానే విజయం సాధ్యం

### ప్రిన్సిపాల్ కోట ఉష




మంథని,ఫిబ్రవరి-18, నేటి శుభోదయ : విద్యార్థులు నిరంతర సాధన ద్వారానే విజయం సాధించడం సాధ్యం అవుతుందని ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ)ఉష అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన కొనసాగుతుందన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లో విశాలమైన తరగతి గదులతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ అంబరీష్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఈ కళాశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చి ప్రయోజనం పొందాలన్నారు. ఏ ఐ కాలంలో మారుమూల ప్రాంతాల పిల్లలు వెనకపడకూడదు అనే ఉద్దేశంతో దాతల సహకారంతో ఈ కళాశాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ



తాను ఇక్కడే పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ కళాశాల గుర్తులు ఎన్నడూ మరచిపోలేనివి అన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, శ్రీదేవి, ఎల్ ఆర్ కే రెడ్డి, సబిత, మౌనిక, సురేష్, దీపారాణి, సిబ్బంది బియ్యబాని, రాజయ్య,అనసూయ, ప్రభాకర్ పాల్గొన్నారు.

## స్వర్గీయ గాదె సత్యనారాయణ మొదటి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల

### మంత్రి తుమ్మల తో పాటు పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు స్వర్గీయ గాదె సత్యనారాయణ మొదటి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్వర్గీయ సత్యం తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, సత్యం కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కల్లూరు మున్సిపాలిటీని మోడల్ గా తీర్చిదిద్దండి

### సత్తుపల్లిలో మంత్రి తుమ్మలను కలిసిన కల్లూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కల్లూరు మున్సిపాలిటీకి మంచి భవిష్యత్తు ఉన్నదని దీనిని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల్లూరు మున్సిపాలిటీ నూతన పాలకవర్గాన్ని ఆదేశించారు. సత్తుపల్లిలో బుధవారం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు కొత్తగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను తుమ్మల సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు మంత్రి తుమ్మలతో గతంలో కల్లూరు మండలానికి కనీస సౌకర్యాలు లేకపోతే మీరు మంత్రిగా ఉన్న సమయంలోనే రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, చెక్ డ్యాములు లాంటి అభివృద్ధి పనులు చేయడం వలన ఈరోజు అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నామని తుమ్మలకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ మీ మున్సిపాలిటీ ని అభివృద్ధి చేయడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా దుకాణాలకు వెసులుబాటు

ఖమ్మం, నేటి శుభోదయ ::: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ దుకాణాలు మరియు సంస్థల చట్టం,1988లోని సెక్షన్ 76 మరియు జీఓఎంఎస్ నం.36 ప్రకారం కార్మిక కమిషనర్ ,తెలంగాణ ఎం. దానకిశోర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని అన్ని షాపులు మరియు వాణిజ్య సంస్థలకు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1988లోని సెక్షన్ 7(1), 12(1) మరియు 31(1) నిబంధనల నుండి తేదీ 19.02.2026 నుండి 20.03.2026 వరకు సెహ్రీ వేళ అంటే తెల్లవారుజామున 5 గంటల వరకు పని చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం మినహాయింపు మంజూరు చేసింది. అయినప్పటికీ యజమానులు తప్పనిసరిగా కొన్ని నిబంధనలు పాటించాలని ఉప కార్మిక కమిషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. అవేమిటంటే రోజుకు 8 గంటలకు మించి లేదా వారానికి 48 గంటలకు మించి పని చేయించుకున్నట్లయితే సెక్షన్ 37 ప్రకారం సాధారణ వేతనానికి రెండింతలు అదనపు వేతనం చెల్లించాలి, సెలవు దినాలలో పని చేసిన ఉద్యోగులకు పరిహార సెలవు మంజూరు చేయాలి, ఏ రోజైనా గరిష్టంగా 13 గంటలకు మించి పని వ్యాప్తి ఉండకూడదు మరియు మహిళా ఉద్యోగులను రాత్రి 8:30 గంటల తర్వాత పని చేయించకూడదు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

## రంజాన్ ఉపవాస దీక్షలు గొప్పగా కొనసాగాలి

### ఉపవాసదీక్షలతో మంథనిప్రాంతానికి మేలు జరుగాలే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, ఫిబ్రవరి -18, నేటి శుభోదయ : రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలు గొప్పగా కొనసాగాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరుకున్నారు. 30రోజుల పాటు ముస్లిం సోదరసోదరీమణులు ఉమ్మిసైతం మింగకుండా కఠోర ఉపవాస దీక్షలు చేస్తుంటారని, వారి ఉపవాస దీక్షలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా అల్లాతో అనుసంధానం కావాలని ఆయన కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉపవాస దీక్షల ఫలితంగా మంథని ప్రాంతానికి మేలుజరుగాలని, రంజాన్ పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టబోయే ముస్లిం సోదరీసోదరీమణులకు మంథని నియోజకవర్గ ప్రజలు, కుటుంబసభ్యుల పక్షాన ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

## ఔషధ మొక్కలు నాటే మహాయజ్ఞంలో యోగ శక్తి సాధకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి సిద్ధార్థ యోగ విద్యాలయం ఆయుర్వేద మూలిక వనం లో ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఔషధ మొక్కలు నాటే మహా యజ్ఞ కార్యక్రమం పిలుపు మేరకు ఖమ్మం నాయుడుపేట డివిఎస్ స్పోర్ట్స్ ఏరిన యోగ శక్తి సెంటర్ యోగసాధకుల బృందం బుధవారం కొన్ని ఔషధ మొక్కలు స్వయంగా తీసుకు వెళ్లి ఔషధ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిమ కాలము నుండి ఆధునిక కాలం వరకు ప్రకృతిలో సహజ సిద్ధంగా లభిస్తున్న వనమూలికల వైద్యం ఆయుర్వేదం సకల జీవరాశి తో పాటు మానవజాతి ఆరోగ్యాన్ని కాపాడుతున్నదని, అడవులతో పాటు వనమూలికలు కూడా అంతరించిపోతున్న పరిస్థితులు దాపరిస్తున్నందున ఎక్కడి కక్కడ వనమూలికల వనాలను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని బావి తరాల ఆరోగ్యాలను కాపాడుకొనుటకు మన వంతు కర్తవ్యంగా భావించి ఔషధ వనాలను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా యోగ టీచర్ కె సీతారాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శక్తి సెంటర్ యోగ సాధకులు నారాయణ, భాస్కర్, పంజాల ఐలయ్య, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఏంపిఓ సమ్మిరెడ్డి కి సన్మానం



### సర్పంచ్ చిందం మహేష్

మంథని/రామగిరి, ఫిబ్రవరి-18, నేటి శుభోదయ : మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో రామగిరి మండల ఎంపిఓ సమ్మిరెడ్డిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్, కార్యదర్శి ప్రేమలత, వార్డ్ మెంబెర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు కోటి 20 లక్షలు నడికుడ శివ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి లో మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడుకుడ శివ మాట్లాడుతూ.. ఐటీ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చొరవతో ఆర్డిఓ ద్వారా ఎకరాకు కోటి 20 లక్షల రూపాయల చొప్పున అందజేయడం జరిగింది 24 ఎకరాలకి చెక్కులను అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొందూరి గణేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నడికుడా కార్తీక్ మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ 8.వ వార్డ్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



నారాయణఖేడ్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి:: నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 8.వ వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం గులాన్ కృష్ణవేణి, పైడిపల్లి సాయమ్మ, కర్నాని నాగమణి గార్ల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ సురేఖ విట్టల్ భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఖేడ్ చైర్మన్ మాట్లాడుతు --- ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ , మున్సిపల్ కౌన్సిలర్ గులాగని సురేఖ మున్సిపల్ అధికారి రమేష్ , యం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం స్ట్రైక్ రేట్

### శబాష్ కోనేరు



### కోనేరు చిన్ని కి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసల వెల్లువ

ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోనేరు చిన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడి తన వారి అందరికి కొత్తగూడెం కార్పొరేషన్ టిక్కెట్లు ఇప్పించుకొని అఖండ మెజారిటీతో గెల్పించుకోవడం జరిగింది. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ఏరియాలాలో చాలా డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించారు. అంతే కాకుండా డిప్యూటీ మేయర్ ఎంపిక విషయంలో అన్ని తానై వ్యవహరించి, లలిత కుమారి కి డిప్యూటీ మేయర్ పదవి చేకూరె లాగ చక్రం తిప్పారు. ఒక పక్కా కొత్తగూడెంలో ప్రత్యర్థుల దాటికి అందరూ చేతులెత్తిసినా కూడా, కోనేరు చిన్ని ఒక్కరే ఎదురోడ్డి తన కాంగ్రెస్ కార్పొరేటర్లను గెల్పించుకున్నారు.

## వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తా

### నూతన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ నూతన చైర్మన్ కు ఎన్నికైన చంద్రకళను వైరా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాపా చంద్రకళ, మురళి కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అవినీతిరహిత పరిపాలన అందిస్తానని, ప్రతి వార్డులో ఉన్న సమస్యలను త్వరత గతిన పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో వైరా మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయటమే నా ముఖ్య ఉద్దేశమని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. నా గెలుపులో తెలుగుదేశం పార్టీ పాత్ర కూడా ప్రముఖంగా వహించిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుకు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్ రావు, లగడపాటి రాజ్యలక్ష్మి, వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చెరుకూరి చలపతిరావు, మందడపు మధుసూదన్ రావు, కిలారు సురేందర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపల్ తొలి సమావేశం, నీటి సమస్యపై చర్చ



నారాయణఖేడ్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్ అధ్యక్షతన తొలి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు పరస్పరం పరిచయాలు చేసుకుని తమ తమ వార్డుల సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రతి వార్డులో నీటి సమస్యపై చర్చ జరిగింది. సింగూరు మరమ్మతుల కారణంగా రాబోయే వేసవి కాలంలో తీవ్ర నీటి సమస్య తలెత్తే అవకాశమున్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. అలాగే మురికి కాలువలను శుభ్రంగా ఉంచడం, పట్టణంలో లో " వోల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం, మందిరాలు, మసీదులు, చర్చిల వద్ద పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చైర్మన్ నాగేష్ షేట్కార్ ని సన్మానించగా, అనంతరం మున్సిపల్ సిబ్బంది కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తి చేయాలి

### రుణాల రికవరీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ఈజిఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఈజిఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి నెల గ్రామంలో పారిశుద్ధ్యం , త్రాగునీటి సరఫరా అనుసరిస్తున్న



విధానాలపై సమావేశాలు నిర్వహిస్తూ మినెట్స్ కాపీ లను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 20 వరకు గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో గుర్తించిన అంశాలను 4 వారాలలో పరిష్కరించి వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలంలో తక్కువగా ఉపాధి హామీ పనులు జరిగాయని, మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, చేసిన పనుల వివరాలను రికార్డులలో నమోదు చేసి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎంపిడిఓ, ఎంపిఓ, ఏఈ పిఆర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి మండలంలో ఉపాధి హామీ క్రింద క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కాని పనులు క్లోజ్ చేయాలని, పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సోషల్ ఆడిట్ కు సమాంతరంగా ఉపాధి హామీ పనులు కూడా జరిగేలా చూడాలని, ఆడిట్ పేరుతో పనుల్లో వేగం తగ్గవద్దని అన్నారు. మహిళలను స్వశక్తి మహిళా సంఘాలలో భాగస్వామ్యం చేసేందుకు నూతన ఎస్.హెచ్.జి. లను ఏర్పాటు చేయాలని, కొత్త ఎస్.హెచ్.జి. లకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని అన్నారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్యలకు సొంత భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్య భవనాల నిర్మాణం కోసం కేటాయించే స్థలాలు వివాద రహితంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎస్.పి.ఏ గ్రూప్ నుంచి డబ్బు రికవరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రుణాల రికవరి సీరియస్ గా పరిగణించాలని, మహిళా సంఘాలను రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ రుణాలు చెల్లింపు చేసేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పన్నులు వసూళ్ల పై దృష్టి సారించి ప్రతి గ్రామంలో నిర్దేశిత లక్ష్యం ప్రకారం వంద శాతం పన్ను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీలకు వచ్చే గ్రాంట్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ కె. శ్రీరామ్, డిపిఓ రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

### మేడ శంకరయ్య, సుశీలమ్మ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

### విప్పలమడక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా

### వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్



వైరా, నేటి శుభోదయ ::: విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అన్నారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సుమారు రూ. 15 వేల విలువచే సే షూలు, సాక్సులు, బెల్టు, ట్రైలూ, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వాటిని అంద చేశారు. అనంతరం కట్ల సంతోష్ మాట్లాడుతూ విప్పలమడక గ్రామానికి తమ కుటుంబానికి 30 ఏళ్లగా అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. తమ వ్యాపార కార్యకలాపాలకు విప్పలమడక గ్రామం కీలకంగా ఉండేదని పేర్కొన్నారు. మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలో ప్రశంసనీయమని కొనియాడారు. విప్పలమడక గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. గత సర్పంచ్ ఎన్నికల్లో మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవడంతోనే విప్పలమడక గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు నెలల కాలంలోనే మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ విప్పలమడక గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సామాజిక సంస్థలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భువనేశ్వరరావు మాట్లాడుతూ మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్ఫూర్తితో తన తల్లి పేరుతో పోతినేని సరోజని చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ నూతన ట్రస్ట్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూర్గులూర్ధమ్మ, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గ్రామ కార్యదర్శి కాంపల్లి ధనమ్మ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు దొంతెబోయిన సత్యనారాయణ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశీ మాల సామేలు, బూర్గునందిని తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన

### బోనకల్ కళాశాల విద్యార్థిని దేవి



బోనకల్ :: (నేటి శుభోదయ): జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు కాకతీయ విశ్వవిద్యాలయం కో ఆర్డినేటర్ ఈసం నారాయణ రావు పర్యవేక్షణలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలు నిన్న ఖమ్మంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటిలో జిల్లా స్థాయి లో జి. దేవి ద్వితీయ బహుమతిని సాధించింది. క్విజ్ పోటీలో సిహెచ్. సాయికుమార్, బి. హేమంత్ కుమార్, ఎన్. వీణ ద్వితీయ బహుమతిని సాధించారు. ఇటీవల జేఈఈ మెయిన్స్ రిజల్ట్స్ లో కళాశాల విద్యార్థి వేమా. అరవింద్ కుమార్ 69.24 పర్సంటేజ్ సాధించాడు .ఈ విద్యార్థి ని మెమొంటో తో సత్కరించడం జరిగింది. అరవింద్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఈ పర్సంటేజ్ సాధించాను అని సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవడం ద్వారా ఈ మార్కులు సాధించాను అని తెలియజేశాడు, రెండవ సెషన్ కూడా హాజరవుతానని మంచి పర్సంటేజ్ ను పెంచుకొని ఐ ఐ టి సీటు సాధిస్తానని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లింగమనేని. నళిని శ్రీ మాట్లాడుతూ మన కళాశాలలో చదువుతోపాటు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ, వ్యక్తిత్వ వికాసాన్ని, నాయకత్వ లక్షణాలను అవలంబించుకుంటూ, క్రమశిక్షణతో చక్కని విద్యార్థులుగా తీర్చిదిద్దటం జాతీయ సేవా పథకం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు . పోటీలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, జిడ్డు. జోనాథన్ బాబు, అలానే. రాజేంద్ర కుమార్, పంబి. లక్ష్మీకాంతం, దొడ్డ. పద్మావతి ఉన్నం. రామకృష్ణ మొగిలి. రమేష్ సారా. రాజేంద్ర. గుండా. ప్రియ కుమార్ రెడ్డి, తగరం. యశోద, గ్రంథ పాలకులు అనుముల. మోహన్ యు డి సి మదర్ సాహెబ్, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్యగా నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకులను ఇలాంటి విధంగా లక్ష్యంగా చేసుకోవడం అనేది సరైన పద్ధతి కాదు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజం. అయితే రాజకీయ కక్షసాధింపు కోసం అరెస్టులు చేయడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. చట్టపరమైన ప్రక్రియలు పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఉండాలి. ప్రభుత్వం వెంటనే ఈ విషయాన్ని పునఃపరిశీలించి న్యాయం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను అని తెలిపారు.


## ఆరుర్ గ్రామపంచాయతీ లో పర్యటించిన గ్రూప్-1 అధికారులు

### ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలిస్తున్న గ్రూప్-1 అధికారులు



సదాశివపేట ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలంలోని గ్రూప్-1 అధికారులు మంగళవారండ బుధవారం మండల పరిధిలోని ఆరుర్ గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లోని అభివృద్ధి పనులను పరిశీలించారు వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆర్డిఓ స్థాయి అధికారి వెంకటేష్ ప్రసాద్ మున్సిపల్ అధికారి ఫణి గోపాల్ , డీస్పీలు నరేష్ కుమార్ యశస్విని, కవిత పర్యటించారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న పథకాలపై ఆరాతీశారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, తాగునీరు, మురుగు కాల్వలు, పారిశుధ్య నిర్వహణను అడిగితెలుసుకున్నారు. కూలీలతో ముఖా ముఖిగా చర్చించారు. డంపింగ్ యార్డు, పల్లెప్రకృతివనాలను, వైకుంఠ ధామాలను సందర్శించారు. కార్యక్రమంలో ఇ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాయికోటి లావణ్య -మధు ఉపసర్పంచ్ విఠల్ పంచాయతీ కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ మధు వార్డుసభ్యులు, ఏఎన్ఎం అంగన్వాడీ ఆశ గ్రామ ప్రజలు తదితరులు ఇ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఇన్ఫోసిస్, ఐటిసి అకాడమీ శిక్షణ





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, లో బుధవారం ఇన్ఫోసిస్ ఐటిసి అకాడమీ వారి ఆధ్వర్యంలో 15 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. డిగ్రీ అనంతరం విద్యార్థినిలు ఉద్యోగాలలో స్థిరపడటానికి కావలసిన నైపుణ్య శిక్షణను కలిగి ఉంటే సులభంగా ఉద్యోగాలు పొందవచ్చని దీనికి కావలసిన శిక్షణ రెండు వారాల్లో పూర్తిచేసి వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. అర్థశాస్త్ర విభాగం నిర్వహణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏజే రామారావు, అర్థశాస్త్ర విభాగ అధిపతి శ్యామల దేవి,ప్రొఫెసర్ చేకూరి రమేష్, షేక్ గౌస్ పాషా సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ ఐ సి టి అకాడమీ పూర్ణిమ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ పాల్గొన్నారు.


## కానిస్టేబుల్ రాకేష్ ను పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-18 నేటి శుభోదయ : పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూర్ నియోజకవర్గం క్యాతన్‌పల్లిలో బాల్క సుమన్ , బిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ రాకేష్‌ను సికింద్రాబాద్ లోని ఆపోలో ఆసుపత్రి లో పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. రాకేష్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరమైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. చట్టాన్ని కాపాడే పోలీసులపై దాడులు చేయడం తీవ్రమైన విషయం అని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు , మహిళలు అని చూడకుండా మహిళ కానిస్టేబుల్ మీదా దాడిచేసారని తాగిన మైకం లో మతి తప్పి ప్రవర్తిస్తున్నాడని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ అన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు




మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి -18 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక మైన దశ లకు, స్టూడెంట్స్ భవిష్యత్తుపై సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత దురఅలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. తద్వారా తల్లిదండ్రుల, కళాశాల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఈ కాలేజీ పూర్వ విద్యార్థినేనని తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీకి అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. హై స్కూల్ కు పక్కా భవనం నిర్మిస్తున్నట్టు, త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కాలేజీకి సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని, రూ .15 కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ కాలేజీల్లో ఫ్యాకల్టీ ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్, డిఐఈఓ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి అనూష



ముత్తారం:నేటి శుభోదయ-18 : ముత్తారం మండలం లోని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.రైతులకు బుధవారం మండలంలోని ఖమ్మం పల్లి రైతు వేదికలో,పారుపల్లి గ్రామ పంచాయతీలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాల లబ్ధి పొందడానికి,పి.ఎం కిసాన్ నగదు జమ చేయడానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అని,భవిష్యత్తు పథకాల ప్రయోజనాల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనేది ప్రతి రైతు కూడా తప్పకుండా చేసుకోవాలని అన్నారు.ఆయా గ్రామాల రైతులుఫార్మర్ ఐడి చేయించుకునేవారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మీ సేవ కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలేఖ,సౌమ్య,రైతులు పాల్గొన్నారు


## మూసాపేట్ లో ఘనంగా మాదరిభాగ్యరెడ్డివర్మ 87వ వర్ధంతి




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఫిబ్రవరి 18, 2026: ఈ రోజు ప్రముఖ సంఘసంస్కర్త చమాదరిభాగ్యరెడ్డివర్మ గారి 87వ వర్ధంతిని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఏఐఏవైయస్) అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బిసి వికాససమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు, విచ్చేసి అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ అణిచివేతకు, అన్యాయానికి, సామాజిక అసమానతలకు, వివక్షతకు వ్యతిరేకంగా అందరికీ విద్య అందించడానికి అలుపెరుగని కృషి చేసిన సామాజిక విప్లవకారుడు భాగ్య రెడ్డి వర్మ అని,హైదరాబాద్ చదర్ఘాట్ ప్రాంతం లో 26 బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద బడుగు బలహీనవర్గాలకు విద్య నందించారు.యువకుల కోసం జగన్ మిత్రమండలి స్థాపించి దళితుల సమస్యల పై పోరాటం చేసారు.దేశంలో దళితుల సమస్యలపై మాట్లాడడానికి రౌండటేబుల్ సమావేశంలో తనకు పాల్గొనే అవకాశం ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రతిపదించిన గొప్ప నాయకుడు అని వారు తెలిపారు.భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ అంబేద్కర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ అధ్యక్షులు కర్కనిఖిల్,,కాంగ్రెస్ నాయకులు కర్క నర్సయ్య, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కూతడి కృష్ణా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల రాజు, బీజేపీ నాయకులు శివరాజ్ యాదవ్,హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు వడ్డే నాగార్జున,పోలేపల్లి శ్రీకాంత్,ఐసిడి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్,డోలాక్ నర్సింగ్,గురజాల నాగరాజు,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు కర్క మహేష్, పాషా,మూలప్ప,తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ పాల్గొన్న

### ఎమ్మెల్యే విజయరమణ రావు



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-18 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో శ్రీ రావుల మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమం లో పాల్గొని మల్లికార్జున స్వామి వారి ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలందరూ సుకసంతోషాలతో, పాడి పంటలతో, ఐష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘశీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ మహిళ సమైక్య భవనం కోసం భూమి పూజ చేసిన సర్పంచ్ కొమ్మ గంగాధర్, ఉపసర్పంచ్ మొలకలపల్లి పద్మ,శంకర్



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండలంలో దగడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కరెంటు సబ్ స్టేషన్ దగ్గర గ్రామ మహిళ సమాఖ్య భవనం కోసం VB-G RAM-G కేంద్ర ప్రభుత్వం నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే గ్రామ మహిళ సమైక్య భవనానికి ఈరోజు బుధవారం గ్రామ సర్పంచ్ కొమ్మ గంగాధర్ ఉప సర్పంచ్ మొలకలపల్లి పద్మ, శంకర్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలందరూ కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సమైక్య భవనాలు మహిళ సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తమ గ్రామపంచాయతీ పరిధిలో మంజూరైన భవనాన్ని నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య,రాముడు, బిజెపి నాయకులు, వెంకటస్వామి, పవన్, బిఆర్ఎస్ నాయకులు, మల్లికార్జున్, యాపచెట్టు మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖ. బాలపీర్, బాలకృష్ణ. మేస్త్రి కురుమయ్య. రామకృష్ణ. చిన్నయ్య. బుడ్డయ్య, వెంకటస్వామి.వార్డు మెంబర్ లు కె,మద్దిలేటి, వా.సతీష్, ఖ.రాజు,ఎ.మంజుల, బుక్కీ పర్లు సరస్వతి, కుర్మయ్య,మహిళ సంఘాల సభ్యులు గోవిందమ్మ. రామచంద్రమ్మ. తిక్కమ్మ. శివమ్మ గ్రామ పెద్దలు. మొలకలపల్లి రామకృష్ణ , శ్యామ్ రావు, బక్కి కృష్ణయ్య, శ్రీమంతుడు, రామస్వామి, వెంకటస్వామి, గసేర్లు ఆదెం సామి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 30 ఏళ్ళ తర్వాత నాగిరెడ్డిపల్లి రైతుల భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు కోటి 20 లక్షలు సర్పంచ్ వినోద్ రాథోడ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి గ్రామం లో మహేశ్వరం నియోజకవర్గం పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.. ఐటీ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ గారు ఆర్డిఓ ద్వారా ఎకరాకు కోటి 20 లక్షల రూపాయల చొప్పున అందజేయడం జరిగింది. 24 ఎకరాలకి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ భూములు 30 ఏళ్ల గా నిరీక్షణ లో ఈ రోజు రైతులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ దేవుల నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, ఎంపీటీసీ రమేష్, నడ్డికూడా శివ మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ వైస్ చైర్పర్సన్ సిహెచ్. రేణుక మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు

### ముఖ్య అధితిగా టి.నిర్మలా జగ్గారెడ్డి హాజరు.






సదాశివపేట ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేటపురపాలకసంఘ కార్యలయంలో నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ శ్రీమతి మునిపల్లి అంజమ్మ మరియు వైస్ చైర్పర్సన్ శ్రీమతి హెచ్. రేణుక తో కలిసి మున్సిపల్ కార్యాలయంలోఅధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అధితిగా టి.నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ ముఖ్యమైన పరిపాలనా ఆమోదాలను సమీక్షించి ఆమోదించారుసదాశివపేట పట్టణంలో రాబోయే రంజాన్ పండుగ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. యూఐడీఎఫ్ పథకం కింద రూ.18.75 కోట్ల విలువైన 56 అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలపై సంతకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. శివాజీ మరియు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ముత్తారంలో అభివృద్ధి పరుగులు

### ముమ్మరంగా రహదారుల,డ్రైనేజీల మరమ్మతులు

### పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రవీందర్ రావు-



ముత్తారం:నేటి శుభోదయ-18: ముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో పారిశుధ్యం,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇందులో భాగంగా గ్రామంలోని వీధుల్లో పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ,చెత్తాచెదారం లేకుండా గ్రామ పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా గతంలో మిషన్ భగీరథ పైపులైన్ పనుల కారణంగా గ్రామములోని సిమెంట్ రహదారులపై అక్కడక్కడా గోతులు పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ దెబ్బతిన్న రహదారుల వద్ద కాంక్రీట్ పనులను చేపట్టి వెంటనే సరిచేయిస్తున్నారు.రహదారులు బాగుపడటంతో వాహనదారులు, బాటసారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటంతో పాటు,వీధి దీపాల నిర్వహణను కూడా ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తున్నారు. సర్పంచ్ రవీందర్ రావు పాలకవర్గం సమిష్టి కృషితో ముత్తారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ తీసుకుంటున్న చొరవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.



## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచేందుకు కృషి చేస్తా




నారాయణఖేడ్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచడానికి సిద్ధంగా ఉన్నామన్నారు నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది లేకుండా కార్మికులు చూడాలని అన్నారు. కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు వేతనాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు కార్మికులు నూతన చైర్మన్ కి కౌన్సిలర్లకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ సిఐటియు ఉప ప్రధాన కార్యదర్శి: చిరంజీవి, మున్సిపల్ శానిటైజర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కార్మికులు చంద్రకళ, శకుంతల, సుశీల, రాజు, యేసు,సిద్ధమ్మ ,మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనస్‌కు ఘన సత్కారం

### అభినందనలు తెలియజేసిన టీఎన్‌జీఓస్ జిల్లా నాయకులు



జహీరాబాద్, ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి నూతనంగా నియమితులైన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనస్‌ను జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ సంగారెడ్డి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కాసిని శ్రీకాంత్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. చైర్మన్ యూనస్ మాట్లాడుతూ, జహీరాబాద్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేసి, ప్రజల సహకారంతో జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# హామీల అమలు అభివృద్ధికి పరుగులు

### అధికారపార్టీ పై అనంతగిరి వాసుల ఆశలు -మూసుకుపోయిన మోరీలు రామయ్యగూడ ప్రధాన రహదారిపైచేరే మురుగునీరు వాహనదారుల అవస్తలు -నీటి సరఫరా చేసినప్పుడు రోడ్లపై నీరు వర్షంవస్తె రోడ్ల పై నీటి ప్రవాహం -వార్డులలోఏదో ఒక సమస్య పరిష్కారం కోసం ఎదురుచూపులు





నేటి శుభోదయ వికారాబాద్ 18 ఫిబ్రవరి : వికారాబాద్‌లో నూతనంగా ఏర్పాటైన మున్సిపల్ కార్యవర్గం పట్ల ప్రజల్లో ఆశలు, ఆందోళనలు రెండూ కలగలసి కనిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలు ఇప్పటికైనా పరిష్కారం అవుతాయా అనే ప్రశ్న ప్రతి ఇంటి వద్ద వినిపిస్తోంది. ఎక్కడ చూసినా మూసుకుపోయిన మోరీలు, వర్షం పడితే రోడ్లపై ప్రవాహంలా పారే నీరు, నీటి సరఫరా చేసినప్పుడు కూడా వీధుల్లోకి చేరే నీరు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రధాన రహదారులపైనే మురుగునీరు పారడం, దుర్గంధం వ్యాపించడం ఆరోగ్యానికి ముప్పుగా మారింది. ముఖ్యంగా అనంతగిరి ప్రాంతంలో సమస్యలు అనంతంగా పెరిగి ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ప్రజలు కోరేది ఒకటే – అభివృద్ధి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చితే వికారాబాద్ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని ప్రజల నమ్మకం. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నుకోబడిన నాయకులకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. వాటిని గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార చర్యలు చేపడితే పరిస్థితి మారడం ఖాయం. ప్రస్తుతం మున్సిపల్ పీఠంపై అధికారం అధికార పార్టీకే ఉంది. వారికి అడ్డంకులు లేవు. కావలసింది సంకల్పం, సమన్వయం, కట్టుదిట్టమైన అమలు. సమస్యల పరిష్కారంలో నిజాయితీగా ముందడుగు వేస్తే రాజకీయ పార్టీల మధ్య భేదాభిప్రాయాలు కాకుండా సహకారం పెరుగుతుంది. ప్రజల సంక్షేమం ముందు పార్టీ రాజకీయాలు పక్కన పెట్టి పనిచేస్తే వికారాబాద్ అభివృద్ధి సాధ్యమే. ప్రజల ఆశలు అడిఆశలుగా మారకుండా, అవి ఆచరణలో ఫలితాలుగా మారాలని ప్రతి వికారాబాద్ వాసి కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ నాయకుడు శంకర్ రెడ్డి సస్పెన్షన్




సంగారెడ్డి ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డిలోమొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఓడిపోవడానికి పనిచేసిన కారణంగా పార్టీ నుండీ సస్పెండ్ చేయడం జరిగింది.గతం లో ఎంఎల్ఏ ఎనికలలో కూడా కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగాపని చేస్తున్నడానీ సస్పెండ్ చేసినప్పటికీ తాను అధిష్టానం దెగ్గరకు వెళ్ళి క్షమాపణలు కోరుతూ ఆయన సస్పెన్షన్ ఎత్తి వేయించుకోవడం జరిగింది కానీ తన అన్నకొడుకు12 వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ పై పోటీ చేసిన సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ కి అనుకూలంగా పని చేసి పోతిరెడ్డిపల్లి లోని మూడు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి కి కారణమైనందున కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే దిశగా పని చేసినందున కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యడం జరుగుతుంది. ఇట్లు ఏం జార్జ్ సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు




ఎం. జార్జ్
సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు

## విద్యుత్ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి: నేటిశుభోదయ: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని వెల్జాల్, గట్టు ఇప్పలపల్లి గ్రామాలలో పర్యటించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.తలకొండపల్లి మండలంలో విద్యుత్ కేంద్రం (సబ్ స్టేషన్ )లో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా కొత్త ఫిడర్లు ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రైతాంగానికి విద్యుత్ సమస్యలు రాకుండా ఉండాలని పది సంవత్సరాల ముందు చూపుతో విద్యుత్ సరఫరా నాణ్యత పెరుగడానికి సబ్‌స్టేషన్ లో బస్‌బార్ నుండి పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్‌ను చేరవేస్తాయి. కొత్తగా 33/11కే.వి,ఫిడర్లు.అవసరమైన విద్యుత్ కేంద్రాలలో బ్రేకర్లను మార్చడం ద్వారా ఓవర్ లోడ్ సమస్యలు తగ్గి, నిరంతర విద్యుత్ అందుబాటులోకి వస్తుంది.విద్యుత్ అవసరాలను తీర్చడం,ఓవర్ లోడ్ తగ్గించడం మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా. ఫీడర్లు ఏర్ ముఖ్యంగా వ్యవసాయం,గృహ మరియు పారిశ్రామిక అవసరాలకు మెరుగైన విద్యుత్ అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.కల్వకుర్తి నియోజకవర్గం లోని విద్యుత్ సంస్థ కేంద్రాలకు ప్రభుత్వం 20 కోట్ల రూపాయలతో ప్రభుత్వం రైతాంగానికి మేలు చేస్తుందని,తలకొండపల్లి మండల కేంద్రంలోని వెల్జాల్ సబ్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్, అంతారం ,చౌదర్పల్లి, జూలపల్లి,రైతులు విద్యుత్ సమస్యలు ఉన్నాయని నా దృష్టికి తీసుకురావడం జరిగింది.రాబోయే వేసవి కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, విద్యుత్ కేంద్రాలలో ఫీడర్లను ప్రారంభించడం జరిగింది.రైతుల సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని,విద్యుత్ సమస్యలపై తరచూ డి.ఇ గోపాలకృష్ణ, విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలోని విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



## విబిజి రామ్ జీ తో ఉపాధి పని దినాలుపెంపు -సదానందరెడ్డి

**వి బి జీ రామ్ జీ తో ఉపాధి హామీ పథకం కూలీల పని దినాల పెంపు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి**




నేటి శుభోదయ వికారాబాద్ 18 ఫిబ్రవరి : వికారాబాద్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల మార్చిన విబి జీ రామ్ జీ పథకంలో ఉపాధి హామీ కూలీల పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ మండలంలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో రైతులకు జీ రామ్ జీ పథకంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో కేటాయించి గ్రామాలలో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. జీ రామ్ జీ పథకం ఉపాధి హామీ కూలీలకు ఉపాధి నిచ్చే పథకం మాత్రమే కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జి రాంజీ పథకానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, బడ్జెట్ లో 95,692 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనంతయ్య, ఉప సర్పంచ్ వసంత, వార్డ్ సభ్యులు ఎస్.అశోక్, నాయకులు ఎం బస్వాలింగం, అర్ధ రాఘవేంద రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మైలార్ దేవరం పల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధుల ద్వారా మంజూరైనా సీసీ రోడ్డు పనులను పరిశిలించారు.

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నేషనల్ హైవే ప్రాజెక్ట్ పనుల భూసేకరణ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేషనల్ హైవే ప్రాజెక్ట్ ల పూర్తికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నేషనల్ హైవే ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాంసలాపురం



ఎంట్రీ, ఎక్జిట్ భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. 1.38 ఎకరాల భూసేకరణ కు ప్రక్రియ పూర్తి చేసి, భూమి అప్పగించాలన్నారు. అదనపు భూసేకరణ కు సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ పబ్లిష్ చేసినట్లు, పిడి ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నట్లు తెలిపారు. మార్చి 15కల్లా పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. నాగపూర్-అమరావతి నేషనల్ హైవే ఖమ్మం-విజయవాడ ప్యాకేజి-1కు సంబంధించి కొనిజర్ల మండలం గోపతి, బోనకల్ మండలం చిన్నబీరవెల్లి గ్రామాల్లో భూమి స్వాధీనానికి చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-విజయవాడ ప్యాకేజి-2 కు సంబంధించి మధిర, ఎర్రుపాలెం లలో మిషన్ భగీరథ, అటవీశాఖ లతో స్ట్రక్చర్ ల వాల్యుయేషన్ పూర్తి చేసినట్లు, ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామం, మధిర మండలం నిదానపురం గ్రామాల్లో భూ స్వాధీనానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ భూసేకరణ కు సంబంధించి అవార్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అన్నారు. వీధివ్యాపారులకు వెండర్ జోన్ ఏర్పాటుచేయాలని కలెక్టర్ అన్నారు. రోడ్డు భద్రత క్రింద గుర్తించిన 17 జంక్షన్లలో చేపట్టిన భద్రతా చర్యలు నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. పనులకు ముందు, పనుల పూర్తి టర్వాత డాక్యుమెంట్ చేసి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, నేషనల్ హైవే పిడి దివ్య, తహశీల్దార్లు సైదులు, రమాదేవి, అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా ఉద్యమాల ద్వారానే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి

**అమరజీవి వేదగిరి శ్రీనివాసరావు 6వ వర్ధంతి సందర్భంగా భూక్యా వీరభద్రం పిలుపు**




వైరా, నేటి శుభోదయ ::: సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు, వైరా మాజీ ఎంపీపీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అయిన అమరజీవి వేదగిరి శ్రీనివాసరావు 6వ వర్ధంతి సందర్భంగా వైరా సీపీఎం డివిజన్ కార్యాలయంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన ఆరో వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు జీవితాంతం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. ప్రజా ప్రతినిధిగా ఎంపీపీ తన హయాంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొని ఆడినారు, ఆయన ఆశయాలు, ఉద్యమస్ఫూర్తినికొనసాగించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల పాషా, మల్లెంపాటి ప్రసాద్ రావు, యానమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి : మండలం మద్దికుంట, ఏటి గడ్డ సంఘం, తంగెడుపల్లి గ్రామాలలో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. ఏటి గడ్డ సంఘం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మద్ది కుంట గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశాల తో పాటు గ్రామంలోని నూతనంగా నిర్మించబోయే స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా తంగేడుపల్లి గ్రామం లో సైతం స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

# పల్లె, పట్టణ, నగరాల్లో వామ్మో మైక్రో ఫైనాన్స్ దోపిడీ

## గిరి గిర్ల పేరు మీద ప్రజలను జలగల్లలా పిడిస్తున్న వైనం వారి ఆగడాలకి అడ్డుకట్ట వేసే నాథుడే లేడా ....?





## మళ్లీ 'మైక్రో' పడగ!

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో గల ఏ పల్లె, పట్టణ, నగరాల్లో ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మైక్రో ఫైనాన్స్ ఆగడాలు రోజురోజుకి శృతి మించిపోతున్నాయి. దీనికి ప్రధాన కారణం అధికారులు, పోలీసులు, రెవెన్యూ వ్యవస్థ, చూసి చూడనట్లుగా ఉండటమేనా అంటే అవును అనే సర్వ త్రా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మైక్రో ఫైనాన్స్లో ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతుల్ని ఆసరాగా తీసుకొని వారికి లేనిపోని ఆశ చూపించి వారికి సివిల్ స్కోర్ ఉన్నా లేకపోయినా మేము లోన్ ఇప్పిస్తాం అని వారిని నమ్మబలికి వారి ప్రాణాలు మైక్రోఫైనాన్స్ చేతిలో వెళ్లే విధంగా చేసు కుంటున్నారు. దొరకకపోతే కాళ్లు, దొరికితే జుట్టు అన్న సామెతకు నిలువెత్తు నిదర్శనంగా వీరి విధానం




నడుస్తోంది . రాష్ట్రంలో అక్కడ ఇక్కడ అని కాకుండా ఏదో ఒకచోట ఏదో ఒక విధంగా మైక్రో ఫైనాన్స్ బారిన బలి అవుతున్న అనేకమందిని మనం చూస్తూనే ఉన్నాం ఒకపక్క వీరు కట్టవలసిన అప్పు కట్టించుకుంటున్నప్పటికీ కూడా ఇందులో ఉన్నటువంటి కొంతమంది సమయానికి కట్టకుండా వారు వారి సొంత అవసరాల కోసం వాటిని ఉపయోగించుకొని తర్వాత జమ చేయడం దీనిలో మీరు సమయానికి చెల్లించలేదు కాబట్టి మీరు ఇంకా అధిక వడ్డీ కట్టాలి అని వారిపైన గుదిబండ విధిస్తున్నారు. మరొక విధానాన్ని తీసుకుంటే వీరి ఆర్థిక స్థితిగతులు ఆసరాగా తీసుకొని కొంతమంది మైక్రో ఫైనాన్స్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు వారిని ప్రలోభాలకు గురిచేసి ఒక విధమైన ఆలోచనలు రేకెత్తించి వారిని లోపర్చుకునే విధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని కోరుతున్న వారిపై చర్యలు శూన్యం. ఈ మైక్రో ఫైనాన్స్ లో పని చేస్తున్న సిబ్బంది నిర్వాహకం ఆ విధంగా ఉన్న పరిస్థితి దానివల్ల వారి కుటుంబంలో మనస్పర్ధలు వచ్చి వారు విడిపోయే వారు కొంతమంది అయితే బలి అయ్యే వారే అనేక మంది కనిపిస్తున్నారు. దీనికి కారణం వారు చేస్తున్న విధానం చూసి చూడనట్లుగా ఉన్నత స్థాయి మైక్రో ఫైనాన్స్ అధికారులు ఉండటం దానికి కారణం కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దీనిలో ప్రమేయం ఉండటం కొన్ని మైక్రో ఫైనాన్స్ లు తీసుకునే పర్మిషన్ కి వారు ఉపయోగించే పేర్లకి పొంతన లేకుండా వారి విధానం నడుస్తోంది. రాష్ట్రంలోనే సంశ్లేషణలుగా మిగిలినటువంటి కల్లూరు ఘటన మనమందరం చూసాం మైక్రోఫైనాన్స్ ఆగడంతోనే ఒక కుటుంబాన్ని రోడ్డుపై వేసి వారి వస్తువులతో సహా తీసుకువెళ్లి వారిని ఇబ్బందులకు కూడా గురిచేసిన పరిస్థితులు కూడా మనం చూసాం. దీనిపై ఇంతవరకు ఉన్నత స్థాయి అధికారులు స్పందించకపోవడం వెనక వారి చేతివాటమా లేక ఇంకేమైనా అనే సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక మహిళ మైక్రో ఫైనాన్స్ డబ్బులు తన సొంత అవసరాలకు వాడుకొని చెల్లించకపోవడంతో బాధితులు లబోదిబోమన్న పరిస్థితి కూడా మనం చూసాం. దీనిలో పూర్వ పరాలు పరిశీలించాల్సిన అధికారులు, ఆ మహిళపై కేసులు పెడతామని బెదిరించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన కూడా వ్యక్తం చేసిన పరిస్థితి ఈ ప్రాంతంలో కనిపిస్తూనే ఉంది. ఇంకొక గమనార్హం ఏంటిది అంటే ఆ మహిళ యొక్క సమీప బంధువులు మరణించిన కొద్ది రోజులకే ఆ మహిళపై కేసు నమోదు చేసే ప్రయత్నం చేయడం వెనక ఈ మైక్రో ఫైనాన్స్ యొక్క దందా ఏ విధంగా ఉందని నిదర్శనంగా మిగిలిన పరిస్థితి. ఇది ఒక ఎత్తు అయితే మరొక ఎత్తు రాష్ట్రంలో విచ్చలవిడిగా గిరి గిరిలో నెపంతో ఇల్లులు తిరుగుతూ వారికి వారి అవసరాలన్నీ ఆసరాగా తీసుకొని అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి వసూలు చేసే వైనంలో కూడా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నప్పటికీ కూడా వారిపై పోలీస్, రెవిన్యూ ఇతర అధికారులు స్పందించకపోవడం వెనక వారి యొక్క చేతివాటం కూడా బలంగా ఉంది అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు ఎవరిని మందలించిన మమ్మల్ని ఏం చేస్తారు. మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి మాకు ప్రతి ఒక్క అధికారితో సత్సంబంధాలు ఉన్నాయి. మమ్మల్ని ఎవ్వరు ఏం చేయలేరు అన్న విధంగా వారి సమాధానం చూస్తుంటే ఇలాంటి అధిక వడ్డీ కి ఇచ్చే వారి యొక్క పరిస్థితి ఎంత బలంగా పాతుకుపోయారు అనడానికి నిదర్శనశీగా కనిపిస్తోంది.




## పి.ఎం.శ్రీ నిధులతో ప్రాథమిక పాఠశాలకు బోధన ఉపకరణాల సమగ్ర పంపిణీ

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పంపిణీ,**

**విద్య అభివృద్ధికి తోడ్పాటుఅందిస్తాం**



మక్తగూడ పాలకవర్గం, ,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,ఫిబ్రవరి 18:: ప్రి ప్రైమరీ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పి.ఎం.శ్రీ 165000 నిధుల ద్వారా బోధన ఉపకరణాల సమగ్ర పంపిణీ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మాక్తగూడా గ్రామం లో నిర్వహించారు ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి ఉపాధ్యాయులకు బోధన సాధనాలు అందజేశారు ఈ సందర్భంగా మాక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు మాట్లాడుతూ స్కూల్ బ్యాగులు,జ్యామితీ బాక్సులు, షూస్ పంపిణీ చేశారు అలాగే ఉపాధ్యాయులకు చార్ట్లు,మ్యాప్స్, ఆట వస్తువులు, గ్లోబ్లు,స్మార్ట్ బోర్డు ఉపకరణాలు వంటి బోధన సాధనాలు అందజేశారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పి.ఎం.శ్రీ నిధులను విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి వినియోగించడం ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ ఉపకరణాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచుతాయని ఉపాధ్యాయులకు బోధన మరింత సులభం అవుతుందని తెలిపారు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా అభివృద్ధి చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లనిరాములు గౌడ్, హెడ్మాస్టర్ సత్య, స్కూల్ చైర్మన్ లక్ష్మి, వార్డు సభ్యులు,బోకుల రాజు,డి శ్రీను,కే కృష్ణ, ఎం రాందాస్ నాయక్,కే శివలింగ, పి సుధాకర్ గౌడ్,గ్రామ ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు వార్త పత్రిక రూపంలో కావాలి

## ఇములు నర్వలో ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్లు తొలగింపు

**ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆరో వార్డు సభ్యుడు ప్రేమ్ కుమార్ నాయక్**

**ప్రేమ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 18: కొత్తూరు మండలంలోని ఇముల నర్వ గ్రామపంచాయతీ పరిధిలోని ఆరో వార్డులో ఏళ్ల తరబడి ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్లతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఎన్నికల్లో ఇచ్చిన మాటతో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ సిరాజ్, ఏడి,ఏఈ,కార్యదర్శి కృష్ణ కాంత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్ మాట్లాడుతూ..ఆరో వార్డులో విద్యుత్ పెద్ద లైను ఇండ్ల పై నుండి వెళ్లడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.అయితే ఎన్నికల్లో ఇచ్చిన మాటతో అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేశామన్నారు.కాలనీవాసులు మాట్లాడుతూ.. ప్రేమ్ తోనే మా కాలనీ అభివృద్ధి చెందుతుందని కాలనీవాసులు అన్నారు.అలాగే ప్రేమ్ కుమార్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రియాజ్,కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్ నీ విడుదల చేయాలి


**డాక్టర్ మెతుకు ఆనంద్**




నేటి శుభోదయ వికారాబాద్ :18 ఫిబ్రవరి : మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ అరెస్టులు జరిగాయని ఆయన ఆరోపించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు. బాల్క సుమన్పై నమోదు చేసిన కేసులు రాజకీయ ప్రేరణతోనే పెట్టినవని, వెంటనే అవి ఉపసంహరించుకుని ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో భిన్నాభిప్రాయాలను అణిచివేయడానికి పోలీసులను ఉపయోగపడకూడదని, వారు పూర్తిగా నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా ప్రవర్తిస్తూ బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చట్టపరమైన విధానాలు కచ్చితంగా పాటించాలే గానీ రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకూడదని డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేసి, న్యాయబద్ధమైన విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వలని ఎమ్మెల్యే కు విన్నతి

**గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్**



తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామంలో బుధవారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి రెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పర్యటించడం జరిగింది.గట్టుఇప్పలపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యేకు గట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ గ్రామంలో ఉన్నటువంటి వివిధ సమస్యల పైన అండర్ డ్రైనేజీ,సిసి రోడ్లు,బస్సులో పల్లి రోడ్డు వీరన్నపల్లిలో రోడ్డు,చౌదర్పల్లి రోడ్డు గ్రామనికి గ్రంథాలయం, పి ఏ సి ఎస్ సెంటర్,అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనానికి నిధులు కేటాయించాలని.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనిత వార్డు సభ్యులు విజయ్,రేన్ రెడ్డి,దుబ్బ మల్లేష్,కోలా శ్రీను వెంకటమ్మ రాజు,శెట్టి రాజశేఖర్ గ్రామ పెద్దలు. గ్రామ ప్రజలు తదితరులు. పాల్గొనడం జరిగింది

## చిన్నంబావిలో తప్పిన పెను ప్రమాదం!

**అధిక లోడుతో వెళుతున్నా చెరుకు ట్రాక్టర్లు**

**- ఆర్టీసీ బస్సు సైడ్ మిర్రర్ ధ్వంసం**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ చిన్నంబావి, ఫిబ్రవరి 18:: చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం క్షణాల్లో పెను ప్రమాదం తప్పింది. అధిక లోడుతో వెళ్తున్న చెరుకు గడ్డలు తరలిస్తున్న ట్రాక్టర్ల సైడ్ల నుంచి చెరుకు గడ్డలు, పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు తాకడంతో ఆర్టీసీ బస్సు సైడ్ మిర్రర్ పగిలిపోయింది. ఈ ఘటనతో బస్సులోని ప్రయాణికులు ఒక్కసారిగా ప్రాణభయంతో వణికిపోయారు. అయితే ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.మండల కేంద్రం గుండా వెళ్తున్న సమయంలో, చిన్నంబావి నుంచి పెబ్బేరు వైపు అధిక లోడుతో చెరుకు తీసుకువెళ్తున్న ట్రాక్టర్లు రహదారికి అడ్డంగా ఊగిపడటంతో చెరుకు గడ్డలు బస్సు కు చెరుకు గడలు తగిలాయి ఒక్కసారిగా మిర్రర్ ధ్వంసమవడంతో బస్సులోని మహిళలు, వృద్ధులు, చిన్నారులు భయంతో కేకలు వేశారు. క్షణాల వ్యవధిలో ప్రమాదం మరింత తీవ్రంగా మారే పరిస్థితి నెలకొంది.పగటిపూట ఇలాంటి అధిక లోడుతో రవాణా వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, చెరుకు ట్రాక్టర్లను రాత్రి వేళల్లో మాత్రమే తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.ఈ ఘటనను గమనించిన ఆర్టీసీ డ్రైవర్ రమేష్ నాయుడు వెంటనే అప్రమత్తమై బస్సును పక్కకు ఆపి ట్రాక్టర్ డ్రైవర్లను నిలదీశాడు. "ఇలా నిర్లక్ష్యంగా, అతికిలోడుతో చెరుకు రవాణా చేస్తే ఎప్పుడైనా పెను విషాదం చోటుచేసుకుంటుంది. ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమా?" అంటూ హెచ్చరించాడు.ఈ ఘటనతో మండల కేంద్రంలో కొద్దిసేపు వాతావరణం నెలకొంది. చెరుకు ట్రాక్టర్ల అతికిలోడుపై వెంటనే చర్యలు తీసుకోవాలని, చేయాలని స్థానికులు అధికారులను కోరారు.

## ప్రజల సమస్యలకు తక్షణ స్పందన

**దొనబండలో నీటి సమస్యకు పరిష్కారం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం పరిధిలోని దొనబండ గ్రామం రెండవ వార్డులో గత పది సంవత్సరాలుగా పైప్లైన్ లేక ప్రజలు తీవ్రమైన నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను రెండో వార్డు మెంబర్ గూగులోత్ ధర్మయ్య, ఆరో వార్డు మెంబర్ సత్తి కృష్ణ, ధరావత్ సోముల సర్పంచ్ తేజవత్ నవీన్ దృష్టికి తీసుకెళ్లగానే తక్షణ చర్యలు చేపట్టి కేవలం రెండు రోజుల్లోనే పైప్లైన్ ఏర్పాటు చేసి మరమ్మత్తులు పూర్తి చేశారు. ఆ బజారులోని ప్రతి ఇంటికి నీటి సౌకర్యం అందేలా కృషి చేయడం నిజంగా అభినందనీయం. గ్రామ అభివృద్ధి పట్ల చూపిన చిత్తశుద్ధి, వేగవంతమైన స్పందనకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని అందరూ ఆకాంక్షించారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన మహాశివరాత్రి ఆదాయం రూ. 10 లక్షలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం, స్టానాలక్ష్మీపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో 2026 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల నుండి వచ్చిన ఆదాయ వివరాలను ఆలయ కమిటీ బుధవారం వెల్లడించింది. ఈ ఏడాది స్వామివారికి వివిధ సేవల ద్వారా మొత్తం రూ. 10,07,596 (పది లక్షల ఏడు వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయిలు) ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.గత ఏడాది (2025) వచ్చిన రూ. 9,43,564 ఆదాయంతో పోలిస్తే, ఈ ఏడాది రూ. 64,032 అదనపు ఆదాయం లభించిందని ఈవో పేర్కొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

## వీడ్కోలు సమావేశం లో ప్రిన్సిపల్ సూచన.





ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం మాట్లాడుతూ..... ఉన్నత లక్ష్యం దిశగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా కళాశాల అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మీరు ఎక్కడ ఉన్న ఉన్నత ఉద్యోగాలలో ఉండి తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2025 -26 విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించి అందరికీ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం కళాశాల అడ్మిషన్ కోసం ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, బసవమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కోటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్, బాబూ లాల్, విజయలక్ష్మి ,రామారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీనరసింహారావు, రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న ,సాంబశివరావు, నవీన్ ,కవిత,బోధనేతర సిబ్బంది లావణ్య, సుహాసిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారిగా తూతిక



రంపచోడవరం, నేటి శుభోదయ ::: నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజీఆర్ఎస్) నోడల్ అధికారిగా ద్వామా ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నియమించారు. ప్రజా సమస్యలు పట్ల అవగాహన కలిగి ఉండడం, సమస్యలు పరిష్కారంలో చురుకైనా పాత్ర పోషించడం, విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండడం వెరసి శ్రీనివాస విశ్వనాథ్ పేరును జిల్లా నోడల్ అధికారిగా నియామకానికి కారణమని తెలిసింది. సందర్భంగా శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను బలోపేతం చేసి ప్రజల సంతృప్తికర స్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశాలు మేరకు ఇప్పటికే పదిమంది సిబ్బందితో జిల్లాలో పిజీఆర్ఎస్ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని డిపార్ట్మెంట్ వారీగా వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆడిట్ చేసి ప్రజలు ఆశించే విధంగా నిబంధనలు మేరకు పరిష్కరించడం జరుగుతుందని శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

# రంగారెడ్డి జిల్లా రాయికల్ టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి ముగ్గురికి గాయాలు

## మృతదేవాలన్న సందర్శించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పోస్టుమార్టం తదితర కార్యక్రమాలు నిర్వహించి బంధువులకు శవాలు అప్పగించాలని ఎమ్మెల్యే ఆదేశం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 18 : రంగారెడ్డి జిల్లా రాయికల్ టోల్ ప్లాజా దగ్గర అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలైన సంఘటన పై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుర్తుతెలియని వాహనం ఇన్నోవా క్రిస్టా కారును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ కు చెందిన పి.పురుషోత్తం రెడ్డి, గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డిగా గుర్తించారు. మిగతా ముగ్గురు తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అరుణాచలం యాత్ర ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న సమయంలో ఈ దుర్ఘటన జరిగిందనీ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. మృతదేహాలు ఆసుపత్రిలో ఉండగా వాటిని సందర్శించి ఎమ్మెల్యే సంతాపం వ్యక్తం చేశారు. వెంటనే పోస్టుమార్టం తదితర కార్యక్రమాలు నిర్వహించి శవాలను బంధువులకు అప్పగించాలని ఎమ్మెల్యే శంకర్ వైద్యులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు ఎల్లప్పుడూ జాగ్రత్త వహించాలని కోరారు..

# మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన మంథని మున్సిపల్ పాలక వర్గం



మంథని ,ఫిబ్రవరి-18, నేటి శుభోదయ: :మంథనిలో ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన పాలక వర్గం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గంతో పాటు ఎకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు ఉన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ విజయంతో సిపిఐ చారిత్రాత్మక ఘనత

## జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్‌కు ఘన సన్మానం

## శేషగిరి భవన్‌లో శాలువాలు, పూలమాలతో సత్కారం

## ప్రజా ఆశయాల విజయమే ఈ ఫలితం : కోరిమి రాజ్ కుమార్




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ 23 దివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్‌ను, కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పర్యవేక్షణ, సూచనలతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిరంతర కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషాను ఘనంగా సన్మానించారు. సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇద్దరికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక, ప్రజా వర్గాల విశ్వాసానికి ఇది నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధికి మేయర్, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ విజయం ప్రజా పోరాటాలకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వి రమణ మూర్తి, బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

# జులపల్లి గ్రామ అభివృద్ధికి రాజీ లేకుండా పనిచేస్తా సర్పంచ్

## జులపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్




జులపల్లి, ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : ఎల్లకొండపల్లి మండలం జులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ అధ్యక్షతన గ్రామ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా మౌలిక వసతులపై దృష్టి,పారిశుధ్యం,స్వచ్ఛమైన తాగునీరు, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడకుండా,జులపల్లిని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు.సమన్వయంతో వార్డు సభ్యులు, యువత సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ మరియు ఉప సర్పంచ్ ఈ. శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు మరియు పంచాయతీ నిధుల వినియోగంపై (జిపిఓ) నర్సింహ, పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామస్తులకు సమగ్రంగా వివరించారు.నిరంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి,వారిని ఈ సభలో ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఏ ఇ ఓ అనిత, జీ పి ఓ నర్సింహ కార్యదర్శి మహేష్,వార్డు సభ్యులు వి.సుమిత్ర రాఘవేందర్ ముదిరాజ్ , బి. శోభ అశోక్ ముదిరాజ్ ,జి.అల్లాజీ గౌడ్,ఎ. సాయి కుమార్,జి. జగదీశ్ గౌడ్, పి. ఉనెమ్మ లాస్కర్ గ్రామ యువకులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# వెంకమ్మగూడలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 18 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండల వెంకమ్మగూడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నాలుగవ రోజు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారులు వీరేశం, శివానందం కర్ణాకర్ మల్లికార్జున్ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గ్రామ ప్రజల సంక్షేమం,శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి వేడుకలు గ్రామంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి, మొదల్లగూడ సర్పంచ్ పెంద్యాల అరుణ రాజు,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్,శ్రీశైలం,వార్డు మెంబెర్స్ గుండాల శ్రీనివాస్ ఎర్రమోళ్ల జగన్ గుండాల రవి,మరియు గౌరిగే వెంకటేష్, భగవాన్ రాజు,చేగు శ్రవణ్, కుమ్మరి సురేష్, భరత్ గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదహారవ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు

## కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి



గజ్వేల్, 18 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన నాయిని సత్యలక్ష్మి యాదగిరి వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి వివేక్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీస్సులతో, వార్డు ప్రజల అండదండలతో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ గెలుపును 16వ వార్డు ప్రజలకే అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి, పరిష్కరించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి తన గెలుపు కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగపూరి రమేష్ , ప్రేజ్ఞాపూర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు ఘనంగా సన్మానం



గజ్వేల్, 18 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావులను గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల సారథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. వారి పదవీ కాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కోరుతూ సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులు, ప్రతినిధులు, ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామంలో ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణోత్సవం

## మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 18 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వెంకమ్మగూడ గ్రామంలోని భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా 4వ రోజు నిర్వహించిన అభిషేకం నిర్వహించి కళ్యాణోత్సవ కార్యక్రమాలు భక్తుల నడుమ అత్యంత వైభవంగా కొనసాగాయి.ఈ వేడుకలకు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, అనంతరం భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, బండోనీగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల ఉపాధ్యక్షుడు ధరూర్ సతీష్, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల సాములయ్య, బుగ్గోనీగూడ గ్రామ ఉప సర్పంచ్ బుగ్గ బేబీ అనిల్, చేగుర్ మాజీ ఉపసర్పంచ్ రేనట్ల సురేష్ గౌడ్, నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్, వార్డు నెంబర్ ఎం భాస్కర్ గౌడ్, గుండాల రవి, మాజీ వార్డు సభ్యులు యం యాదగిరి గౌడ్, పబ్బే రవితేజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలిగిద్ద జగన్ గౌడ్, గడ్డం యాదగిరి, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, ఎం కిరణ్ గౌడ్ అన్నారం మహేష్ గౌడ్, నరేష్, పబ్బే మధు, వెంకట్ చారి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య.




రాజేంద్రనగర్,ఫిబ్రవరి18(నేటి శుభోదయ):తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు.బుధవారం రాజేంద్రనగర్ బుద్వేల్ లోని సిపిఐ కార్యాలయం దేవరాజ్ భవన్ లో జరిగిన ఈ సమావేశానికి పాలమాకుల జంగయ్య, రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి,రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ..దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.రైతులను కార్మికులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వ వైఖరి ఆదాని,అంబానీలకు దోచిపెడుతున్నట్లుగా ఉందని ఆరోపించారు.అసెంబ్లీలో నాలుగు కోట్ల ప్రజల పక్షాన సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు పోరాటం కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు.ఎన్నికల బరిలో కార్పొరేట్ వ్యక్తులకు కాకుండా నిరుపేదలకే సిపిఐ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాజేంద్రనగర్ లోని 111 సర్వే నంబర్ భూమిలో పేదల ఇండ్ల కొరకు గత 20 సంవత్సరాలుగా పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు.ఆ స్థలంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రూలింగ్ పార్టీ ని వెనక్కి నెట్టి మున్సిపల్ ఎన్నికలలో మా పార్టీ సత్తా చాటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి,ఎం.ఏ.రియాజ్,జి.ఆనంద్ గౌడ్,కన్య గారి లక్ష్మి,జే.విజయ ఆనంద్ గౌడ్,జి.సత్యం,రాజేంద్రనగర్ నియోజకవర్గం సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మన్మారి రామచంద్రయ్య,ఎం.డి.సలీం,సయ్యద్ కాజా,సదానంద్ గౌడ్,మునేశ్వరి,వాణి, మౌనిక,గంగారం,సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్ పేట్ డివిజన్ లో ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు

## విద్యార్థులకి పరీక్షా సామాగ్రి పంపిణీ ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ 72వ జన్మదిన పురస్కరించుకొని నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హాఫీజ్ పెట్ డివిజన్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రానున్న రోజుల్లో ఫైనల్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడేలా స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ , స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే సాయంత్రం హాఫీజ్‌పేట డివిజన్ ప్రజయ్ సిటీలో కేసీఆర్ 72వ జన్మదినం పురస్కరించుకొని కాలనీ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ సంపత్ ఆధ్వర్యంలో హాఫీజ్‌పేట డివిజన్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. కాలనీవాసులకు స్నాక్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, శేఖర్ గౌడ్, జమీర్ , సలీం, సంతోష్ , శ్రీనివాస్, మహారాజ్, రాజు, నదీమ్, విజయ్, మసూద్, వికాస్ ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.




# సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఎం.డి. వాజిద్ విజయం పట్ల హర్షం ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. : సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందిన సోదరులు ఎం.డి. వాజిద్ ను హఫీజ్‌పేటలో కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపిన రవీందర్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం.డి. వాజిద్ విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం అవుతుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాము అని ఆయన విజయం ప్రజా సేవకు శ్రీకారం కావాలని, ప్రతి అడుగు ప్రజల మన్ననలు పొందాలని ఆశిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కోతుల నివారణకు చర్యలు చేపట్టిన నూతన పాలకవర్గం



మంథని, ఫిబ్రవరి-18, నేటి శుభోదయ : మంథనిలో కోతుల నివారణకు చర్యలు చేపట్టారు. కొత్తగా కోలువైన పాలకవర్గం సభ్యులు మంథని మున్సిపల్ పరిధిలో ప్రజల కు కోతులతో తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని కోతుల నివారణ ను కొత్తగా కొలువైన పాలకవర్గం బుధవారం చర్యలు చేపట్టారు. మంథని నూతన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ లు వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ కమీషనర్ మనోహర్ తో కలిసి పట్టణంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధ్యమైనంత తొందర్లోనే పట్టణంలో కోతులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు.

# కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన




## చిర్రా రవీందర్ యాదవ్.. కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలతో కూడిన సైకత శిల్పం చిత్రపటం అధినేతకు అందజేత.. సైకత శిల్పం ఏర్పాటుపై కేసీఆర్ హర్షం వ్యక్తం..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి శేరిలింగంపల్లి యువ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఆయనను ప్రత్యేకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.. హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెసిఆర్ కి జన్మదినం సందర్భంగా పూరీ తీరానా చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేసిన జన్మదిన సైకత శిల్పం వీడియోను చూయించారు. సైకత శిల్పం బాగుంది అని చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ ప్రశంసించారు . శేరిలింగంపల్లిలో, రాష్ట్ర వ్యాప్తంగా రవీందర్ యాదవ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలు బావున్నాయి అని కితాబు ఇచ్చారు. అనంతరం కెసిఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంతో కూడిన ప్రతిమను అందించారు. పూరీ తీరాన గీసిన సైకత శిల్పం చిత్రంను చూసిన కెసిఆర్ బాగుంది అంటూ మెచ్చుకున్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా.. ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరంలో గులాబీ అధినేత సైకత శిల్పం ను చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేయించారు. అక్కడ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంపై చిర్రా రవీందర్ యాదవ్ పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కెసిఆర్ ముమ్మాటికీ తెలంగాణ జాతిపిత అని స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో గ్రేటర్ హైదరాబాద్ లో వచ్చేకార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగర వేస్తామని ఆయన ధీమా ను వ్యక్తం చేశారు.

# తెలంగాణలో మోగిన ఎన్నికల నగారా

## మార్చి 16న పోలింగ్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో మొన్నటికి మొన్న మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. అధికార కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరిగిన ఈ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడిక మరో ఎన్నికలు జరుగనున్నాయి. దీనికి అవసరమైన షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఏర్పాట్లనూ మొదలుపెట్టింది. రాజ్యసభ ఎన్నికలు ఇవి. త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాలను భర్తీ చేయడానికి ఈ షెడ్యూల్ విడుదల చేసింది ఈసీ. తెలంగాణతో పాటు మొత్తం 10 రాష్ట్రాల్లో ఈ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం 37 మంది సభ్యులు ఎన్నిక కానున్నారు. ఏప్రిల్ 9వ తేదీ నాటికి వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 37 మంది సభ్యుల పదవీకాలం ముగియబోతోంది. వీరిలో తెలంగాణ నుండి డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి, కేఆర్ సురేష్ రెడ్డి ఉన్నారు. మను సింఘ్వీ కాంగ్రెస్ నుంచి ఎన్నికయ్యారు. సురేష్ రెడ్డిని బీఆర్ఎస్ నామినేట్ చేసింది. ఈ నెల 26వ తేదీ గురువారం నోటిఫికేషన్ విడుదల అవుతుంది. నామినేషన్లను దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 5. ఆ మరుసటి రోజే నామినేషన్ల స్క్రూటినీ ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 9వ తేదీ వరకు గడువు ఉంటుంది. 16వ తేదీన పోలింగ్. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుండి ఓట్లను లెక్కిస్తారు. 20 నాటికి ఈ ప్రక్రియ మొత్తం పూర్తవుతుంది. మొదటి విడతగా ఏప్రిల్ 2న మొత్తం 22 మంది సభ్యులు పదవీ విరమణ చేస్తారు. మహారాష్ట్ర నుండి డాక్టర్ భగవత్ కిషన్‌రావ్ కరద్, డాక్టర్ ఫౌజియా తహసీన్ అహ్మద్ ఖాన్, ప్రియాంక విక్రమ్ చతుర్వేది, శరద్‌చంద్ర గోవిందరావు పవార్, ధైర్యశీల్ మోహన్ పాటిల్, రజనీ అశోకరావు పాటిల్, రాందాస్ బందు అథవాలే, ఒడిశా నుండి మమతా మొహంతా, ముజిబుల్లా ఖాన్, సుజీత్ కుమార్, నిరంజన్ బిషి పదవీకాలం ముగుస్తుంది. తమిళనాడు నుండి ఎన్ఆర్ ఇళాంగో, పీ సెల్వరాసు, ఎం తంబిదురై, తిరుచ్చి శివ, డాక్టర్ కనిమొళి, ఎన్‌వీఎన్ సోము, జీకే వాసన్ పదవీ విరమణ చేస్తారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రితబ్రత బెనర్జీ, సాకేత్ గోఖలే, బికాష్ రంజన్ భట్టాచార్య, సుబ్రతా బక్షి పదవీకాలం ముగుస్తుండగా, మౌసమ్ నూర్ స్థానం ఈ ఏడాది జనవరి 5 నుండే ఖాళీగా ఉంది. రెండవ విడతలో ఏప్రిల్ 9న మొత్తం 15 మంది సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అస్సాం నుండి రామేశ్వర్ తేలి, భువనేశ్వర్ కలిత, అజిత్ కుమార్ భూయాన్ పదవీ విరమణ చేస్తారు. బీహార్ నుండి అమరేంద్ర ధారీ సింగ్, ప్రేమ్ చంద్ గుప్తా, రామ్‌నాథ్ ఠాకూర్, ఉపేంద్ర కుష్వాహా, హరివంశీ నారాయణ్ సింగ్ పదవీకాలం ముగియనుంది. ఛత్తీస్‌గఢ్ నుండి కవి తేజ్‌పాల్ సింగ్ తులసి, ఫూలో దేవి నేథామ్, హర్యానా నుండి కిరణ్ చౌదరి, రామ్ చందర్ జాంగ్రా, హిమాచల్ ప్రదేశ్ నుండి ఇందు బాలా గోస్వామి పదవీ విరమణ చేస్తారు.

# రెండు రాజ్యసభ స్థానాలకు ఎలక్షన్స్, రెండూ కాంగ్రెస్‌కే




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల కానుండగా, మార్చి 16న పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వీతో పాటు, బిఆర్ఎస్ సభ్యుడు కె.ఆర్. సురేష్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. శాసనసభలో ప్రస్తుత పార్టీల బలాబలాలను పరిశీలిస్తే, అధికార కాంగ్రెస్ పార్టీ ఈ రెండు స్థానాలను సునాయాసంగా కైవసం చేసుకునేలా కనిపిస్తోంది. రాజ్యసభ ఎన్నికల గెలుపు లెక్కల ప్రకారం, రెండు స్థానాలు ఖాళీగా ఉన్నప్పుడు ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 40 నుండి 41 మొదటి ప్రాధాన్యత ఓట్లు అవసరం. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఉన్న 64 మంది స్వంత ఎమ్మెల్యేలతో పాటు, ఇతర పార్టీల నుండి చేరిన వారితో కలిపి మొత్తం బలం 75 దాటడంతో, ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకోవడానికి అవసరమైన 82 ఓట్లకు కాంగ్రెస్ అత్యంత సమీపంలో ఉంది. మజ్లిస్ కూడా మద్దతుగా ఉంటుంది. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పరిస్థితి ఈ ఎన్నికల్లో కొంత ఇబ్బందికరంగానే ఉంది. ఆ పార్టీకి ప్రస్తుతం ఉన్న 27 మంది ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఒక సీటు గెలవడానికి కూడా సరిపోదు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజేపీ ఓటింగ్ కు హాజరు కాకపోవచ్చు. పైగా, రెండో ప్రాధాన్యత ఓట్ల విషయంలోనూ అధికార పక్షానికే స్పష్టమైన ఆధిక్యం ఉండటంతో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టినా పోటీ ఇవ్వడం కష్టమే. కాంగ్రెస్ అధిష్టానం ఒక సీటును జాతీయ స్థాయి నేతకు, మరో సీటును సామాజిక సమీకరణాల దృష్ట్యా రాష్ట్ర స్థాయి నేతకు కేటాయించే అవకాశం ఉంది.

# కీటక జనిత వ్యాధులపై సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయంలోని



సమావేశ మందిరంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణపై సమీక్ష సమావేశం జరిగినట్లు డిఎంఓ డాక్టర్ వెంకటేష్ తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ హాజరై నారు,ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ..కీటక జనీత వ్యాధుల నియంత్రణ విభాగంలో ఉన్నటువంటి అన్ని కాంపోనెంట్స్ ను మలేరియా,ఫైలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా,మెదడువాపు వంటి అన్ని రకాల వ్యాధులపై సమీక్ష నిర్వహించారు.కీటక జనీత వ్యాధుల నియంత్రణ లో భాగంగా పనిచేసే సబ్ యూనిట్ అధికారులు,పర్యవేక్షక అధికారులు,ల్యాబ్ టెక్నీషియన్లు వారి వారి విధుల్లో నాణ్యమైన సేవలు అందిస్తూ యాక్టివ్,పాసివ్ ఆర్ డి టి ని పెంచాలన్నారు.అదేవిధంగా ఐ హెచ్ ఐ పి మలేరియాపోర్టల్ లో నిరంతరం ఎంట్రీ చేయాలని అన్నారు.ఎం4 అబ్స్ట్రాక్ట్ రిపోర్టును ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని తెలియజేశారు.ఫ్రైడే డ్రై డేను పకడ్బందీగా నిర్వహిస్తూ ముందస్తు ప్రణాళికను,వారం వారం రిపోర్ట్సు సమర్పించాలని తెలియజేశారు.పర్యవేక్షక సిబ్బంది ఎఫెక్టివ్ మానీటరీశీగ్ చేస్తూ వారి వారి ఏరియాలో ప్రజలకు కీటక జనీత వ్యాధులపై,సీజనల్ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు.అదేవిధంగా పాత ఫైలేరియా వ్యాధిగ్రస్తుల జాబితాను సవరిస్తూ చనిపోయిన వారిని డిలీట్ చేసి సవరించిన జాబితాను డిఎంఓకి,డిఎంహెచ్ఓకి సమర్పించాలని అన్నారు.ల్యాబ్ టెక్నీషియన్లు అందరూ పాజిటివ్ వైరల్ హెపటైటిస్ బి యొక్క జాబితాను మీ మీ పిహెచ్సి పరిధిలో సవరించాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిఎంఓ డాక్టర్ వెంకటేష్,డాక్టర్స్ శ్రావ్యా,ఏ ఎం ఓ షేక్ సలీం,సబ్ యూనిట్ అధికారులు,పర్యవేక్షక అధికారులు,ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# సమస్యలు ఎన్నిసార్లు వచ్చినా పరిష్కరిస్తాం సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న గారు. ఉప సర్పంచ్ అగ్గన్న గారి సుదర్శన్ రెడ్డి గారు



వనపర్తి జిల్లా నేటి శుభోదయ చిన్నంబావి మండలం: కొప్పునూరు గ్రామంలో ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో బోర్లలో నీళ్లు ఇంకిపోవడం జరుగుతుంది. కాబట్టి గ్రామ ప్రజలు నీటి సమస్యతో బాధపడొద్దని వెంటనే బోరు పైపులు తెప్పించి నీళ్లు రాని బోర్లకు పైపులు వేయించడం జరిగింది. గ్రామంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా మాకు తెలిసిన వెంటనే దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బీచుపల్లి యాదవ్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్ల మెకానిక్ నరసింహ గారు. గ్రామ సిబ్బంది. జూపల్లి యువసేన నాయకులు జానీ నాని పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి అభివృద్ధి అజెండా వేగవంతం

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి – పలు వినతులు సమర్పణ



మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 18: మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిల్లా పరిపాలనతో చర్చలు జరిపారు. బుధవారం ఆయన మేడ్చల్‌--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మాను చౌదరిను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై విస్తృతంగా చర్చించి వినతిపత్రాలు సమర్పించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య, విద్య, క్రీడా మరియు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పలు ప్రతిపాదనలు ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా మౌలాలి, గౌతమ్‌నగర్ డివిజన్‌లోని ఏకలవ్యనగర్ ప్రాంతాల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి తగిన ప్రభుత్వ భూముల కేటాయింపు కోరారు. వినాయక్‌నగర్ డివిజన్ సఫిల్‌గూడలో ఇప్పటికే కేటాయించిన స్థలానికి బదులుగా అనుకూలమైన ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వాలని అభ్యర్థించారు. యాప్రాల్‌లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలాన్ని పరిరక్షిస్తూ ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. బ్రాహ్మణ సంఘం కోసం ప్రత్యేక స్థలం కేటాయింపు, నేరడమేట్, ఆర్‌కే పురం, అంతయ్యకాలనీల్లో కమ్యూనిటీ స్థలాల సంరక్షణ అంశాలను ప్రస్తావించారు. అల్వాల్ పరిధిలోని భూదాన్ భూముల్లో స్టేడియం, క్రీడామైదానాల నిర్మాణానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌కే పురం ఫ్లైఓవర్ నిర్మాణంతో ప్రభావితమవుతున్న ఆర్మీ భూముల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరు, ఏఓసీ అదనపు రోడ్ నిర్మాణానికి భూమి కేటాయింపు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనకు స్థలం ఇవ్వాలని కోరారు. వక్ఫ్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చిన సెక్షన్ 22ఏ నుంచి తొలగించాలని కూడా వినతిలో ప్రస్తావించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన సహకారం అందించాలని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : ఆర్మూర్,నందిపేట్ మండల కేంద్రాలలో గల భవిత సెంటర్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను



ఆదేశించారు.ముందుగా ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంను తనిఖీ చేసి,నిర్వహణ తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి కరచాలనం చేస్తూ,వారికి చాక్లెట్లు పంచి పెట్టారు.పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,వారిని గాయపర్చే పదునైన వస్తువులు వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.యాక్టివిటీ రూమ్,థెరపీ రూమ్, టాయిలెట్స్, ఆఫీసు గదితో పాటు భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న భవిత సెంటర్ ను సందర్శించారు.పనులను వేగంగా,నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ర్యాంపు వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్,ఇంజినీరింగ్ విభాగం అధికారులు జి.రవి,ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# పేదింటి నిర్మాణానికి సిమెంట్ అందజేత

## వెల్జాల్ బీజేపీ నాయకులు, ఎం డి ఆరిఫ్, సోదరుడు మహమ్మద్ కుద్బుధిన్




తలకొండపల్లి: నేటిశుభోదయ: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోషమని కృష్ణయ్య నిరుపేద కుటుంబం ఇంటి నిర్మాణానికి సిమెంటు బస్తాలు అందజేసిన బిజెపి నాయకుడు ఎండి ఆరీఫ్.ఈ సందర్భంగా పోషమోని కృష్ణయ్య మాట్లాడుతు నా ఇంటి నిర్మాణానికి సిమెంట్ బ్యాగులు అందజేసిన ఎండి ఆరీఫ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సూరెడి శ్రీనివాస్ రెడ్డి. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,మహమ్మద్ కుద్బుధిన్ పాల్గొన్నారు.

# మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

## జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం





మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 18: మేడ్చల్‌--మల్కాజ్‌గిరి కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ, మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలన కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత విభాగాల పనితీరును సమీక్షించారు. ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై మాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిస్థాయిలో నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ జి వెన్నెల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, పోలీసు అధికారులు, డివిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో చట్టం అమలు, పునరావాస చర్యలు, అవగాహన కార్యక్రమాలపై చర్చించి అవసరమైన దిశానిర్దేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టులకి అక్రిడిటేషన్ కార్డులు జారీ : ప్రియాంక

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టు లందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్, వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. ipr.telangana.gov.in వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆన్లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు, జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ఏమాత్రం సహించబోమని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.ఇసుక తవ్వకం,రవాణా పూర్తిగా మన ఇసుక వాహనం (ఆన్‌లైన్) బుకింగ్ విధానం ద్వారా మాత్రమే జరగాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ వే బిల్లులు లేదా అనుమతులు ఇవ్వకూడదని తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్ పర్మిట్‌లు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇటీవల సాలూర మండలంలో రెండు అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడిన ఘటనలను తీవ్రంగా పరిగణించి,సంబంధిత తహసీల్దార్ కు షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరడం జరిగిందన్నారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినచో సంబంధిత తహసీల్దార్,పోలీసు అధికారులు వెంటనే కేసు నమోదు చేసి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ,అక్రమ ఇసుక రవాణాకు సహకరించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని,బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహించినా,అక్రమార్కులకు సహకరించినా కఠిన చర్యలు చేపడతామని కరాఖండిగా తేల్చి చెప్పారు.

# మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీతారాం దూళిపాల.



రాజేంద్రనగర్, ఫిబ్రవరి18 (నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి శు భాకాంక్షలు తెలపడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధూళిపాల సీతారాం తెలిపారు.

# మౌలాలి ఆర్ఎఫ్‌సీ ముందు స్ట్రీట్ లైట్ల ముప్పు

## స్తంభాలపై వేలాడుతున్న కరెంట్ లైట్లు, ప్రజల ప్రాణాల తో చెలగాటం



### ప్రమాదం జరిగాకే అధికారులు కదులుతారా.?

మల్కాజిగిరి నేటి శుభోదయ ప్రతినిధి : జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం మౌలాలి ఆర్ఎఫ్‌సీ ముందు రహదారిపై కరెంట్ స్తంభానికి వేలాడుతూన్న కరెంట్ లైట్లు ప్రజలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రోజూ వందలాది వాహనాలు, పాదచారులు వెళ్లే ఈ ప్రధాన రహదారిపై ఈ స్థాయిలో నిర్లక్ష్యం కొనసాగడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ లైట్లు పూర్తిగా భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ కిందకు వేలాడుతుండటం గమనార్హం. వర్షం పడిన సందర్భంలో లేదా పొరపాటున లైట్ ఊడిపోయి ప్రజల పై పడితే ప్రాణాలు హరించబడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయిన జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకంగా రాత్రి వేళ ఈ ప్రాంతంలో చీకటి ఎక్కువగా ఉండటంతో ప్రమాదం మరింత పెరుగుతోందని వాహనదారులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు నిత్యం ఈ మార్గాన్ని ఉపయోగిస్తుండటంతో ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రాణనష్టం తప్పదని హెచ్చరిస్తున్నారు.



### ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా.?

ప్రమాదం జరిగాక చర్యలు తీసుకుంటారా.? ముందే నివారణ చర్యలు చేపట్టలేరా.?అంటూ జిహెచ్ఎంసి అధికారులపై వాహనదారులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని మున్సిపల్ స్ట్రీట్ లైట్ విభాగ యంత్రాంగం ప్రజల భద్రతను పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే కరెంట్ లైట్లను సరిచేసి, రహదారి భద్రత చర్యలు చేపట్టాలని, లేదంటే జరగబోయే పెద్ద ప్రమాదానికి జిహెచ్ఎంసి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఎర్రబోడ ఏరియా కమిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా

## మంగళారం యాదగిరి నియామకం.



రాజేంద్రనగర్,ఫిబ్రవరి18(నేటి శుభోదయ):బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించడం జరుగుతుందని ఎర్రబోడ ఏరియా కమిటీ అధ్యక్షులు మంగళారం యాదగిరి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మార్గదర్శకాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరగూడ డివిజన్ అధ్యక్షులు చేట్టి గారి నరేందర్ రావు,పెద్దలు కోలన్ సుభాష్ రెడ్డి,పోరెడ్డి ధర్మ రెడ్డిల చేతుల నియామక పత్రం అందజేయడం జరిగిందని ఆయన సూచించారు.అనంతరం మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అందరికి పేరు పేరున నమస్కారాలు తెలుపుతూ,నాపైనా విశ్వాసం ఉంచి రాజేంద్రనగర్ నియోజకవర్గం,హైదరగూడ డివిజన్ ఎర్రబోడ ఏరియా కమిటీ అధ్యక్షులుగా మంగళవారం యాదగిరినీ నియమించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతం,ఆదర్శలకు అంకితమైన నీతి,నిజాయితీ,నిబద్ధత,క్రమశిక్షణ,చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని,సహచర కార్యకర్తలు,పార్టీ కమిటీలతో కలిసి పార్టీ మరింత భాలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని ఎర్రబోడ ఏరియా కమిటీ అధ్యక్షులు మంగళవారం యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలు,దీపక్,రాజేష్,ఆకాష్, సాయి కిరణ్,ప్రణీత్,హర్ష,నాని,శివ,కేశవ్,రక్షిత్,మణికాంత్,లక్ష్మి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు తెలిపిన

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఉపావాస దీక్షలు,ప్రతినిత్యం ఐదారు సార్లు ప్రార్థన,పేదలకు దానధర్మాలు చేస్తూ, ఆధ్యాత్మిక చింతనతో నియమ నిష్ఠలతో ముందుకు సాగుతారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారని, ముస్లింల సంక్షేమం,ఉన్నతికి పలు పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా అందించేందుకు గాను పెద్ద సంఖ్యలో మైనారిటీ గురుకులాలను నెలకొల్పారన్నారు.షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 1,116 రూపాయల చొప్పున ఉచితంగా అందించిన మహనీయులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర తెలిపారు.విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆసక్తి చూపే యువతకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ పేరిట 20లక్షల చొప్పున విమాన టికెట్ తో పాటు ఉచితంగా అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇమామ్,మౌజంలకు పారితోషికం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని చెప్పారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లిందని, మైనారిటీలు శాంతియుతంగా జీవించారని ఎంపీ రవిచంద్ర అన్నారు.రంజాన్ సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు, దుస్తులు బహూకరించడం, ప్రార్థనాస్థలాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేరడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అదేవిధంగా కేసీఆర్ అధికారికంగా హైదరాబాద్ ఏల్బీ స్టేడియంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే వారన్నారు.మహ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ,శాంతి,సత్యం,దయ,కరుణలు నాటికి, నేటికి, ఏనాటికి కూడా మానవాళికి ఆచరణీయం,అనుసరనీయమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ వాసులు, దేశవిదేశాల్లో నివసిస్తున్న, స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కేశంపేటలో పల్లె ప్రకృతి వనం ధ్వంసం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాన్ని అనుమతి లేకుండా జేసీబీతో చెట్లు తొలగించిన ఘటన వివాదాస్పదమైంది. చెట్లు ఎక్కువగా పెరిగి ఇబ్బందిగా మారాయని చెప్పుతూ కొందరు ప్రజాప్రతినిధుల అనుచరులు ఈ చర్యకు పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపించారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాన్ని అధికారులకు సమాచారం ఇవ్వకుండా ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని వారు మండిపడ్డారు. ఆసుపత్రి సమీపంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చెప్పడం సరైంది కాదని, నిర్వహణ బాధ్యత అధికారులు చూసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా ఘటనపై సమాచారం అందిందని, బాధ్యులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ప్రకృతి వనాన్ని పునరుద్ధరించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామంలో ఈ ఘటనపై చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ

## వర్కింగ్ ప్రెసిడెంట్ గా కావేలి గూడెం గిరిబాబు నియామకం



రాజేంద్రనగర్,ఫిబ్రవరి18(నేటి శుభోదయ):బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించడం జరుగుతుందని హైదర్గూడా డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కవేలి గూడెం గిరిబాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మార్గదర్శకాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరగూడ డివిజన్ అధ్యక్షులు చేట్టి గారి నరేందర్ రావు,పెద్దలు కోలన్ సుభాష్ రెడ్డి,పోరెడ్డి ధర్మ రెడ్డిల చేతుల నియామక పత్రం అందజేయడం జరిగిందని ఆయన సూచించారు.అనంతరం మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అందరికి పేరు పేరున నమస్కారాలు తెలుపుతూ,నాపైనా విశ్వాసం ఉంచి రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదరగూడ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కవేలి గూడెం గిరిబాబును నియమించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతం,ఆదర్శలకు అంకితమైన నీతి,నిజాయితీ,నిబద్ధత,క్రమశిక్షణ,చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని,సహచర కార్యకర్తలు,పార్టీ కమిటీలతో కలిసి పార్టీ మరింత భాలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని హైదర్గూడా డివిజన్ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావేలి గూడెం గిరిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలు,దీపక్,రాజేష్,ఆకాష్,సాయి కిరణ్,ప్రణీత్,హర్ష,నాని,శివ,కేశవ్,రక్షిత్,మణికాంత్,లక్ష్మి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి,ఇంటర్ వార్షిక పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

## లీకేజీలు,అక్రమాలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు

## సమన్వయక సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : పదవ తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.టెన్త్,ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతీరోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎస్సెస్సి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.వీరిలో 24,399 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా,143 మంది ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారని వివరించారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం 144 ఎగ్జామినేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు,ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.ప్రథమ సంవత్సరం పరీక్షలకు 19,299 మంది,ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 17,664 మంది కలుపుకుని మొత్తం 36,963 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు కానున్నారని వివరించారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.పరీక్ష ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ,తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు.పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని,పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో నియమించాలని,ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండాలని,పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు లోనవకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు.ప్రశ్న పత్రాలు,ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని ఆదేశించారు.ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం అయినందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎంతో అప్రమత్తంగా ఉంటూ,పదవ తరగతి,ఇంటర్ వార్షిక పరీక్షలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు.ముఖ్యంగా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు ఎంతో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.ఏ చిన్న పొరపాటు జరిగినా జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని,విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని పరీక్షల నిర్వహణలో ఏ దశలోనూ పొరపాట్లకు అవకాశం కల్పించవద్దని అన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ,అవకతవకలకు తావు కల్పించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్,జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,ఏసీపీ మస్తాన్ అలీ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

## తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం

## అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు

## కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని, భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని, ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గత మైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, సిఎం ఆర్వో మందా మకరంద్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్లు పొందడంలో జర్నలిస్టుల ఇబ్బందులను తొలగించండి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి డబ్ల్యూజేఐ ప్రతినిధుల వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల తెలంగాణ ప్రభుత్వం (ఐ అండ్ పీఆర్) జారీ చేసిన 'ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025' లో కొన్ని నిబంధనలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయని, వాటికి వెంటనే సవరణలు చేయాలని కోరుతూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్లుజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో అనుదీప్ దూరిశెట్టిని కలిసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. ఎస్ రావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబరావు, బొడ్డుపల్లి రవీందర్ అక్రిడేషన్లు పొందడంలో చిన్న పత్రికలు, డెస్క్,ఇండిపెండెంట్, వెబ్ సైట్, కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే లేవని తెలిపారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా కార్డు లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఈ మూడు కేటగిరీల్లో డెస్క్ జర్నలిస్టులకు, జిల్లాలో ప్రచురణ కేంద్రం వుంటే



ఒక్కొక్క కార్డు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరి పోనందున ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని కోరారు. డెస్కులో పని చేస్తున్న జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, 'మహిళా జర్నలిస్టులు 33 శాతం లేని చోట ఆ కార్డులను మిగిలిన డెస్క్ జర్నలిస్టులకు ఇవ్వాలని, నిబంధనల్లో 'మాండేట్' అన్న పదాన్ని తొలగించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డులు పొందాలంటే, ఇండిపెండెంట్ (ఫ్రీలాన్సర్) జర్నలిస్టులు 5 పాత కార్డులతో పాటు 6 నెలల్లో ప్రచురితమైన 20 బై లైన్ వార్తా క్లిప్పులు పపెట్టాలని విధించిన నిబంధనను సవరించాలని కోరారు. సీనియర్ జర్నలిస్టులు ఎక్కువగా చిన్న పత్రికలు, డిజిటల్ మీడియాలో వార్తలు రాస్తున్నందున, ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తలకు ఏ వేదికను ఉపయోగించుకున్నా , వార్త ఎక్కడ ప్రచురితమైనా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సూచించారు. న్యూస్ వెబ్ సైట్లకు గడిచిన 6 నెలల్లో నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలన్న నిబంధన కూడా సరైంది కాదని పేర్కొన్నారు. డిజిటల్ మీడియాలో ఒక యూనిక్ విజిటర్ ఒక పేపర్ సబ్ స్క్రైబర్ తో సమానమని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 2.5 లక్షల సర్క్యులేషన్ వున్న పత్రికలనే పెద్ద పత్రికలుగా గుర్తించినప్పుడు, ఒక వెబ్ సైట్ కు నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలని నిబంధన పెట్టడం సమంజసం కాదని ఎర్కొన్నారు. ఇది పెద్ద పత్రికల సర్క్యులేషన్ కన్నా (డబుల్) చాలా ఎక్కువగా వున్నంద ఈ సంఖ్యను బాగా తగ్గించాలని కోరారు. అలాగే కేబుల్ టీవీ జర్నలిస్టులకు ప్రసార కేంద్రంలో (జిల్లాలో) 3 అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఇస్తున్నారని, వాటిని గతంలో లాగా 4 కార్డులకు పెంచాలని కోరారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను అర్థం చేసుకొని తన పరిధిలో వున్న వాటిని పరిష్కరించాలని, లేని వాటిని సంబంధిత శాఖాధికారులకు పంపాలని కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి డబ్ల్యూజేఐ ప్రతినిధులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# వృద్ధులకు వెలుగునిచ్చిన సేవా కార్యక్రమం

## ప్రజల ఆరోగ్యంపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ గన్నోజు వేణు గోపాల్ చారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, సాధారణ ప్రజలకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కంటి సమస్యలకు వైద్యుల వద్ద పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు పొందారు. చాలా కాలంగా కంటి చూపు సమస్యలు, కంటి నొప్పి, నీరుకమ్మడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరం ద్వారా సరైన వైద్య సూచనలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలకు కూడా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు ఎన్. మురళీందర్ రెడ్డి, కుమ్మరి రాంచంద్రయ్య, ఉపసర్పంచ్ షకీల్, వార్డు సభ్యులు సయ్యద్ సలీమ్, బ్యాగరి యాదమ్మ, బుర్ర పుండరికం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడా మహోత్సవంలో

# సంగారెడ్డి జిల్లాకు 6 పతకాలు

### విజేత క్రీడాకారులకు అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి: 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సంగారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది విశిష్ట ప్రతిభ కనబరిచి మొత్తం 5 పతకాలను సాధించారు. మూడవ రోజు ముగిసే సరికి సంగారెడ్డి జిల్లా పోలీస్ జట్టు 5 పతకాలను కైవసం చేసుకుంది.

పతకాలు సాధించిన క్రీడాకారులు వివరాలు:

1. సంతోష్ కుమార్ సిల్వర్ మెడల్
2. ఎల్. చంద్ర శేఖర్, ఎఆర్ పిసి - సిల్వర్ మెడల్
3. డి. మధు, ఎఆర్ పిసి - సిల్వర్ మెడల్
4. దేవి సింగ్, ఎఆర్ పిసి - కాంస్య పతకం
5. ఎల్. రవీందర్, ఎఆర్ పిసి - కాంస్య పతకం
6. కె. శ్రావ్య, ఎఆర్ పిసి - కాంస్య పతకం

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, విజేత క్రీడాకారులను అభినందిస్తూ క్రీడా పోటీల్లో విజయం సాధించడం ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వివిధ క్రీడా విభాగాలలో పోటీ పడి తమ ప్రతిభను చాటిన క్రీడాకారులు సంగారెడ్డి జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారని, జిల్లా పోలీస్ శాఖ తరఫున విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల్లో14వ వార్డు బీజేపీ అభ్యర్థి గా గెలుపొందిన ఉల్లీ గడ్ల ఉమా రాణి నాగనాథ్ విశ్రాంతి ఉద్యోగులు సన్మానం



సదాశివపేట ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి : పట్టణం లో మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో14వ వార్డు బీజేపీ అభ్యర్థి గా గెలుపొందిన ఉల్లీ గడ్ల ఉమా రాణి నాగనాథ్ లను తన నివాసంలో ఈ రోజు తెలంగాణ విశ్రాంతి ఉద్యోగులు సన్మానం చేశారు. సదాశివపేట తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారు పట్టణం లోని 14 వ వార్డు లో బీజేపీ అభ్యర్థి గా గెలుపుపొందిన ఉల్లీగడ్డల ఉమారాణి నాగనాథ్ ను సదాశివపేట రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారు ఈ కౌన్సిలర్ ఇంట్లో వారి ఇద్దరికి శాలువా కప్పి ఈ రోజు సాయంత్రం సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో నిమ్మయాల మల్లేశం సార్, టీ. శ్రీనివాస్, సి. జనార్దన్, కనక బుచ్చి రాములు, వర్కల అనంత- రాములు, ఎన్.తుకిడే దాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## క్షేత్రస్థాయి సందర్శన శిక్షణలో అత్యంత కీలకం

### - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### గ్రామల అభివృద్ధి భేష్ -గ్రూప్ వన్ అధికారులు



సంగారెడ్డి, ఫిబ్రవరి 18 నేటి శుభోదయ ప్రతినిధి : క్షేత్రస్థాయి సందర్శన శిక్షణతో అధికారులు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేందుకు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పథకాల అమలు, ప్రజల జీవన విధానం, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం వంటి అంశాలను నిశితంగా పరిశీలించి ఆకళింపు చేసుకున్నప్పుడే భవిష్యత్తులో సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలమన్నారు. రెండు రోజుల శిక్షణలో భాగంగా జిల్లాలోని బడంపేట, సజ్జాపూర్, అనంతసాగర్, మల్లేపల్లి, గౌంగళూరు, బస్వాపూర్, అరూర్, వెల్టూర్, అల్గోల్, మల్ చల్మా గ్రామాలను సందర్శించిన ఆరు శాఖలకు చెందిన 60 మంది గ్రూప్-వన్ ప అధికారులు తమ శిక్షణను పూర్తి చేసుకొని బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు శాఖల పనితీరు, పాఠశాలలు, పీహెచ్‌సీలు, అంగన్వాడీ కేంద్రాలు, అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించిన అధికారులు గ్రామ ప్రజలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారితో సమావేశమైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ మరియు జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని, ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. పరిపాలనలో పారదర్శకత, సమర్థత, ముఖ్యమని వివరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రూప్-వన్ అధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో ఇందిరా మహిళ కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందని, స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రత్యక్షంగా గమనించామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని, గ్రామాల అభివృద్ధి బేశుగ్గా ఉందని కితాబునిచ్చారు. ఈ పర్యటన తమకు ఎంతో ఉపయోగ కరంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం రద్దు చేయాలి

## కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం రద్దు చేయాలని,ప్రభుత్వాలు కార్పొరేట్ యాజమాన్యానికి వత్తాసు పలుకకుండా,అందరికీ ఒకే ఉచిత విద్యా విధానాన్ని రూపొందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.భగత్ సింగ్,చేగువేరా స్పూర్తితో విద్యార్థులు ఉద్యమించాలన్నారు.బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనీ టిటిడి కళ్యాణ మండపంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర 4వ మహాసభలు మూడు రోజులు పాటు నిర్వహించనున్నారు.ముందుగా మొదటిరోజు ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీనీ ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శివ లింగ రాజన్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఏఐఎస్ఎఫ్ జెండాలు పట్టుకుని,తలకు రిబ్బన్లు కట్టుకొని విద్యార్థులు భారీ ఎత్తున నిర్వహించిన ఈ ర్యాలీ పులాంగ్ చౌరస్తా మీదుగా టిటిడి కళ్యాణ మండపానికి చేరుకుంది.సభ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మాజీ జాతీయ అద్యక్షులు తక్కెలపల్లి శ్రీనివాస్





రావు,ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శివ లింగ రాజన్,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్,రాష్ట్ర సహాయ కార్యదర్శి బనోతు రఘురాం,ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలకై ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు.అన్ని విద్యార్థి సంఘాలకు మూలం ఏఐఎస్ఎఫ్ అని,ఇది అన్ని సంఘాలకు తల్లి లాంటిదని,మాతృ సంఘం అన్నారు.ఎందరో నాయకులు ఈ విద్యార్థి సంఘం ద్వారా ఎదిగారని,తాను కూడా ఈ సంఘం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నానని గుర్తు చేశారు.క్రమశిక్షణ గల వాడే సరైన నాయకుడని,ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు.ఓర్పు సహనం ఎంతో అవసరమని, నాయకుడికి క్రమశిక్షణతో పాటు దేహదారుఢ్యం కలిగి ఉండాలన్నారు.విద్యార్థులు దేశభక్తితో పాటు తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో ఉండాలన్నారు.భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలంటే తల్లిదండ్రుల కలలను నిజం చేయాలంటే లక్ష్యం నిర్దేశించుకుని అందుకు తగ్గట్లు కృషి చేయాలన్నారు.విద్యార్థులు ప్రణాళికతో చదివి,సమాజానికి కుటుంబానికి తోడ్పాటు అందించాలన్నారు.దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఉందని,చెడు సహవాసాలు విడిచిపెట్టి,మంచి మార్గం వైపు అడుగులు వేయాలన్నారు.అందుకు ఏఐఎస్ఎఫ్ ఎంతో తోడుపాటున అందిస్తుందని,క్రమశిక్షణ నేర్పుతుందని,విద్యార్థులు ఎదుగుదలకు ఏఐఎస్ఎఫ్ బాటలు వేస్తుందన్నారు.విద్యార్థి దశలో దేశానికి ఏదైనా చేయాలని ఆకాంక్ష ఉంటుందని,అది భవిష్యత్తుకు పునాది అవుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మార్కుల కోసం కాకుండా జ్ఞానం పెంపొందించే దిశగా విద్యా విధానం ఉండాలన్నారు.విద్యార్థి నాయకులు సైతం అలాంటి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నిజామాబాద్ జిల్లాలో 4 రాష్ట్ర మహాసభలు ఇంత గొప్పగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని,అందుకు పనిచేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గానికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ .. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని,ఆ లక్ష్యం కోసం పని చేయాలన్నారు.కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా అభివృద్ధికి,విద్యార్థుల కోసం నిధులు కేటాయిస్తున్నారన్నారు.జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు.జిల్లాకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుందన్నారు.విద్యార్థులు హక్కులు ఏంటో తెలుసుకొని ఆ హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు.విద్యార్థి దశ కీలకమని మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు.జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శివలింగ రాజన్ మాట్లాడుతూ.. విద్యావ్యవస్థ ప్రైవేట్,కార్పొరేట్ యజమాన్యాల చేతుల్లోకి వెళ్లిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్నాయని,ఇది సరైన నిర్ణయం కాదన్నారు.ఉచితంగా నాణ్యమైన విద్యను అందించినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు.నాణ్యమైన విద్య కోసం ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని,మా పోరాటాల వల్లనే విద్యార్థులకు ఎంతో లబ్ధి చేకూరింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం యూజీసీ ద్వారా ఉన్నత విద్యాసంస్థలకు నిధులు రాకుండా చేస్తుందన్నారు. విద్యార్థులు భగత్ సింగ్,చేగువేరా హీరోలుగా గుర్తించాలని,సినిమా హీరోలని కాదని సందర్భంగా సూచించారు. నిజామాబాద్ జిల్లాలో నాలుగవ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్స్ ఇటికెల రామకృష్ణ,గ్యార నరేష్,రెహమాన్, కాసోజు నాగజ్యోతి,బరిగేలా వెంకటేష్,ఏఐకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజారెడ్డి,రాజేశ్వర్,రాజన్న,స్వరూపరాణి, విట్టల్ గౌడ్, దశరథ్,అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సామజిక బాధ్యతతో పనిచేయాలి

## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ ఆవిష్కరణ సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి18 (నేటి శుభోదయ):జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనియమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం నాంపల్లిలోని మీడియా అకాడమీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్,సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు



కుటుంబానికి అండగా యూనియన్ నిలబడటం మంచి పరిణామం అన్నారు.జిల్లాలో చనిపోయిన జర్నలిస్టుల జాబితా ఇవ్వాలని వారి కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తాం అన్నారు.అదేవిదంగా మృతి చెందిన జర్నలిస్ట్ ల భార్య లకు 5 సంవత్సరాల వరకు 3 వేల రూపాయల పెన్షన్ తో పాటు,10వ తరగతి లోపు చదివే పిల్లలకు ప్రతి నెల ఒక వేయి రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.విలేకరులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని,అది కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు.అదేవిదంగా జర్నలిస్టులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.జిల్లా సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించిన రంగారెడ్డి జిల్లా శాఖను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.మీడియా అకాడమీ ద్వారా రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ కుడా ఇవ్వటం జరిగిందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ..రాష్ట్రం లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే -ఐజేయూ మాత్రమే అని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో విద్య, వైద్య పరంగా యూనియన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.నూతన డైరీ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా జర్నలిస్ట్ లకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి 8 లక్షల సహాయం అందించటం జరిగిందన్నారు.జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ..జిల్లా సమగ్ర సమాచారంతో రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ 2026 ను రూపొందించటం జరిగిందన్నారు.మీడియా అకాడమీ చైర్మన్ సహకారంతో జిల్లా జర్నలిస్టు లకు రెండు రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.అదేవిదంగా రాష్ట్ర




అధ్యక్షులు విరహత్ అలీ సూచనల మేరకు జిల్లా జర్నలిస్టులకు పలు నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మిగతా నియోజక వర్గాల్లో కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్,స్టాఫ్ రిపోర్టర్లు జంగయ్య, ఫణింద్ర,జిల్లా ఉపాధ్యక్షులు అప్పరెడ్డి గూడెం భీమయ్య,కార్యదర్శులు ఆంజనేయులు, సూర్యనారాయణ,రమేష్,జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి,రాజేంద్ర నగర్ నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్,దామోదర్ రెడ్డి,ఎలాక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్,సీనియర్ రిపోర్టర్లు సుభాష్,శేఖర్,తిరుపతి రెడ్డి,శంకర్, రత్నం,యాసీన్,బస్వారాజ్,ఫరీద్,ప్రసాద్,దర్శనాల ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్ కో ఆర్డినేటర్ గా నవీన్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 18 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన మోత్కూరీ నవీన్ గౌడ్ నీ ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్ కో ఆర్డినేటర్ గా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా మోత్కూరి నవీన్ గౌడ్ మాట్లాడుతూ....నాపై నమ్మకశీ ఉంచి నాకు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన స్టేట్ జోనల్ ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ గా నియమించి నందుకు జాతీయ పంచాయతీ రాజ్ నేషనల్ చైర్ పర్సన్ సునీల్ పవర్, కిరణ్,సుభాష్ యాఖర్, తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ సిద్దేశ్వర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నా పై నమ్మకంతో నాకు ఇచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటు క్రమం తప్పకుండా మీ యొక్క నియమా నిబంధనలతో ముందుకు కొనసాగుతానని తెలియజేయడం జరిగింది.



Phone : 23315652

ALL INDIA CONGRESS COMMITTEE
Rajiv Gandhi Panchayat Raj Sangathan
5, Raisina Road, New Delhi - 110004

Dr. Sunil Panwar
Chairperson

| INCHARGES NAME | ZONE |
| --- | --- |
| MOTHKURI NAVEENKUMAR GOUD | ADILABAD |
| MADDI CHANDRAKANTH REDDY | NIZAMABAD |
| VADLURI KRISHNA | KARIMNAGAR |
| JYOTHSNA NAIK BANOTH | KHAMMAM |
| CHATHRU NAIK | MAHABOOBNAGAR |
| RADAM BHARATH KUMAR | WARANGAL |
| GIRI KONDAL REDDY | MEDAK |

Dr. Sunil Panwar
Chairman RGPRS

E-mail : inc.rgprs@gmail.com

## గడ్డబస్వాపూర్ పాఠశాలకు ఆర్ఓ తాగునీటి శుద్ధి యంత్రం వితరణ



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి, న్యూస్‌టుడే : చిన్నంబావి మండల పరిధిలోని గడ్డబస్వాపూర్ గ్రామశీలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన ఎన్. విజయ్ కుమార్ మరియు గ్రామ ఉపసర్పంచ్ బీసన్న సంయుక్తంగా పన్నెండు లీటర్ల సామర్థ్యం గల ఆర్ఓ తాగునీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు వితరణ చేశారు.వారి పిల్లలు ఇదే పాఠశాలలో చదివి గురుకుల పాఠశాలల్లో ప్రవేశం సాధించిన సందర్భంగా కృతజ్ఞతాభావంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. తమ జీవితానికి బాట వేసిన పాఠశాలకు తిరిగి ఏదో ఒక సేవ చేయాలనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఈ ఆర్ఓ తాగునీటి యంత్రాన్ని చిన్నంబావి మండల ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్, మండల విద్యాధికారి పీఆర్ రాజేందర్, ప్రధానోపాధ్యాయులు గోవింద్, గ్రామ సర్పంచ్ మల్దకల్, గ్రామ ఉపసర్పంచ్ బీసన్న సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఈ తాగునీటి యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న గ్రామస్తులు, అధికారులు అభినందనీయులని తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ప్రేరణగా నిలిచిన విజయ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో విద్యాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు వెంకటేష్, అంగన్వాడీ కార్యకర్త వేనమ్మ, గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620